# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 3-3-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 169 పేజీలు:6 వెల: రూ.1/-


## అధికారంలో కొనసాగే అర్హత బీజేపీకి లేదు : మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 2: నిత్యావసర ధరలను పెంచుతూ పేదల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పిలుపు మేరకు గురువారం

సికింద్రాబాద్ లోని ఎంజీ రోడ్ లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కట్టెల పొయ్యి పై వంట చేసి నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తలసాని మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు(ఉజీబ బఎశ్రీవనిటవతీఊ తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వెల్లడించారు. బీజేపీ నేతలను అడ్డుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. 8 సంవత్సరాల లో రూ. 745 గ్యాస్ ధర పెంచిన మోదీ ప్రభుత్వం సబ్సిడీని భారీగా తగ్గించి గ్యాస్ ధరలను పెంచారని ఆరోపించారు. పెరిగిన గ్యాస్ ధరలతో నిత్యావసర వస్తువుల పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో శుక్రవారం ధర్నాలు, నిరసనలు కొనసాగుతాయని వివరించారు.

## ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు

న్యూ డిల్లీ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. ఆ ప్యానెల్ లో ప్రధానమంత్రి ప్రధాన ప్రతిపక్ష నేత చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ఉండాలని తెలిపింది.ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ ప్యానెల్ చేసిన సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషన్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి మాత్రమే నియమించాలని స్పష్టం చేసింది. ఇలా చేయడం వల్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వంతో పాటు, ప్రధాన ప్రతిపక్షం, న్యాయ వ్యవస్థల ప్రమేయం కూడా ఉన్నట్టుంటుందని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది.ఎన్నికలు సక్రమంగా జరగాలంటే ఈసీ ల నియామక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కోర్టు పేర్కొంది. స్వచ్ఛమైన ఎన్నికలను నిర్వహించడమే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా లక్ష్యమని తెలిపింది. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సరళి స్వచ్ఛంగా లేకపోతే అది వినాశకరమైన పరిణామాలకు దారి తీస్తుందని అభిప్రాయపడింది. ఎన్నికల కమిషన్ () న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించింది.

## గవర్నర్ తమిళిసై వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ సర్కార్

న్యూఢిల్లీ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర గవర్నర్ తమిళిసైవ్యవహారంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 10 బిల్లులను గవర్నర్ తమిళిసై ఆమోదించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిసుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో ప్రతివాదిగా తమిళిసై సౌందర్ రాజన్ పేరును చేర్చారు. బిల్లులను గవర్నర్ ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి 7 బిల్లులు, గత నెల నుంచి 3 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది.

## టీ వర్క్స్‌ను ప్రారంభించిన ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ, మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 2: దేశంలోనే అతిపెద్ద ప్రొటోటైపింగ్ కేంద్రంగా నిర్మించిన టీ-వర్క్స్‌ను ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూతో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ప్రారంభించారు. టీ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, టీ వర్క్స్ సీఈవో సంజయ్, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాయదుర్గం ఐటీ కారిడార్‌లో ఒకే చోట సుమారు 18 ఎకరాల్లో టీ-హబ్, టీ-వర్క్, ఇమేజ్ టవర్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కేటీఆర్ నిన్న వివరించారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిధులు వెచ్చించి ప్రజల కోసం తీసుకొస్తున్నదని చెప్పారు.

ఉత్పత్తుల ఆవిష్కరణలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేలా టీ-వర్క్స్‌ను ప్రభుత్వం డిజైన్ చేసిందని, దైనందిన జీవితంలో అవసరమయ్యే వస్తువులను వినూత్నంగా తయారు చేయాలన్న ఆలోచన ఉన్నవారు టీ-వర్క్స్‌కు వస్తే, వారి ఆలోచనలకు అనుగుణంగా వస్తువులను తయారు చేసుకొనే అవకాశం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు.

ఇందుకు ఇప్పటివరకు 200కు పైగా అత్యాధునిక యంత్రాల కోసం రూ.110 కోట్లు వెచ్చించామని, మరో రూ.40 కోట్ల వరకు కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చే అవకాశం ఉన్నదని వివరించారు. టీ-వర్క్స్ మొదటి దశ 78 వేల చదరపు అడుగుల్లో ఉన్నదని, ఇందులోనే ఉత్పత్తుల రూపకల్పన, ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, సోర్సింగ్, మెటీరియల్స్, ఇతర అంశాలపై టీ-వర్క్స్‌లో నిపుణులు అందుబాటులో ఉండి ఆవిష్కర్తలకు సహకరిస్తారని తెలిపారు.

## పత్తి మిల్లులో భారీ అగ్నిప్రమాదం.. రూ.40 లక్షల ఆస్తి నష్టం

అమరావతి, మార్చి 2: ఊట్కూర్ మండల కేంద్రం శివారులో విజయ కాటన్ మిల్లులో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రూ .40 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తాసిల్దార్ తిరుపతి విలేకరులకు తెలిపారు. విజయ కాటన్ మిల్లులో మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అందులో పనులు చేస్తున్న కార్మికులు కూలీలు బయటకు పరుగులు తీశారు. మంటలు ఎగిసిపడుతూ విపరీతమైన పొగ వ్యాపించడంతో నిర్వాహకులు నారాయణపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన తరలివచ్చి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం వచ్చినట్లు తెలిపారు. మంటలు అదుపు చేసేందుకు రైతులు యువకులు అగ్నిమాపక సిబ్బందికి సహాయం అందజేశారు. మంటలు ఆర్పేందుకు చాలా సమయం పట్టింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయిన భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం జరగడంతో మంటలు భారీ ఎత్తున ఎగిసి పడటం దట్టమైన పొగలు వ్యాపించడంతో నారాయణపేట -మక్తల్ వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ జంకక-గొంకక ప్రాసెడి
"శంకరమంచి" కులజుడగు "సత్యం" పైనన్
కింకర వినుతుడు-భక్తవ
శంకరుడగు శంకరుండు-జయమును గురిసెన్ !!

(మార్చి 3 రచయిత శంకరమంచి సత్యం జననం...)

-రాధశ్రీ



సెల్:9494481210

## తెలంగాణలో ఫాక్స్ కాన్ భారీ పెట్టుబడి - లక్ష మందికి ఉద్యోగాలు

హైదరాబాద్, మార్చి 2: తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా మరో మెగా పెట్టుబడి రాష్ట్రానికి వచ్చింది. తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నట్లు ఫాక్స్ కాన్ సంస్థ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ తో ఫాక్స్ కాన్ చైర్మన్ యంగ్ లియూ భేటీ అయి ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని ఫాక్స్ కాన్ ప్రకటించింది. కాగా, నేడు యంగ్ లియూ జన్మదినం కావడంతో కెసిఆర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో ఫాక్స్ కాన్ పెట్టుబడులపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. లక్ష మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వాన్ని తక్షణమే గద్దె దింపాలి.. మంత్రి తలసాని





హైదరాబాద్, మార్చి 2:ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని, తక్షణమే ప్రధాని మోడీ గద్దె దిగాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు గురువారం మంత్రి తలసాని ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ఎంజీ రోడ్ లో గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా, అనంతరం కట్టెల పొయ్యిపై మంత్రి తలసాని వంటచేసి నిరసన తెలిపారు. మోడీ హటావో?దేశ్ కీ బచావో, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి వంటి నినాదాలతో ఃఖీూ నాయకులు, కార్యకర్తలు ధర్నాలో నినదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని హెచ్చరించారు. నగరంలో, రాష్ట్రంలో ఃఏఖ నేతలను ఎక్కడికక్కడే అడ్డుకోవాలని మహిళలకు మంత్రి పిలుపునిచ్చారు. 2014 సంవత్సరంలో 410.50 రూపాయలు ఉన్న వంట గ్యాస్ ధర కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఃఏఖ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలు పెంచుకుంటూ వస్తున్నారని, నేడు 1155 రూపాయలకు పెరిగిందని ధ్వజమెత్తారు. 8 సంవత్సరాల పాలనలో 745 రూపాయలు పెరిగిందని విమర్శించారు. గ్యాస్ ధర పెంపుతో నిత్యావసర వస్తువులపై కూడా ప్రభావం చూపుతుందని వివరించారు. సబ్సిడీని భారీగా తగ్గించడం వలనే గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. 2019లో సబ్సిడీ కోసం 22,726 కోట్ల రూపాయలను కేటాయించగా ఈ సంవత్సరం 180 కోట్లకు తగ్గించడం దురామర్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ సిలెండర్ కు దండం పెట్టిన మోడీ నేడు ఇష్టానుసారంగా ధరలు పెంచడం పట్ల ఏం సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.

రాష్ట్ర అభివృద్ధికి ఏ విధమైన సహకారం అందించడంలేదన్నారు. తెలంగాణా రాష్ట్రం భారతదేశంలో లేదా అని ప్రశ్నించారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ లలో ధర్నాలు, నిరసనలు కొనసాగుతాయని తెలిపారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం మెడలు వంచేందుకే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఃఖీూ పార్టీ ని ఃఖీూ పార్టీగా మార్చి దేశ రాజకీయాలలో పెనుమార్పులు తీసుకురానున్నట్లు వివరించారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. తమకు దేశంలో ఎదురులేదని విర్రవీగుతున్న ఃఏఖ ప్రభుత్వానికి గద్దె దిగే సమయం ఆసన్నమైందని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో తామే అధికారంలోకి వస్తామని అంటున్న ఃఏఖ నేతలు రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీలు ఏమైనాయని ప్రశ్నించారు. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే పరిష్కరించలేని దద్దమ్మ ఃఏఖ ప్రభుత్వం అని విమర్శించారు. ట్రైబల్ యూనివర్సిటీ ఇస్తామని చెప్పారు ఏమైందని అన్నారు. మెడికల్ కాలేజీలు ఇచ్చారా ?, కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టు కోసం ఏమైనా నిధులు ఇచ్చారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 17 జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని, మీకు దైర్యం ఉంటే మిగిలిన 16 జిల్లాలలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం, హైదరాబాద్ నగర అభివృద్ధికి ఒక్క పైసా నిధులు తేలేని నేతలు ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఇష్టమొచ్చినట్లుగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఃఖీూ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్లు కొలన్ లక్ష్మి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, ఆకుల రూప, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, శ్రీనివాస్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు : మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, మార్చి 2: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, నీటి సరఫరా కు ఆటంకాలు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అన్ని రిజర్వాయర్లు నిండి ఉండేలా జాగ్రత్త పడాలని,ఎండా కాలంలో కూడా నిర్దేశిత నీటిని ప్రజలకు నాణ్యంగా అందించాలన్నారు. కరెంటు సమస్యలు వచ్చినా, నీటి సరఫరా ఆగవద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు.

పంపుల మెయింటనెన్స్ సరిగా చేయాలని, పైప్ లైన్ లీకేజీ లు లేకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఫిల్టర్ బెడ్లు, ట్యాంకుల క్లీనింగ్ చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని స్కూల్స్, అంగన్ వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఎన్సీ, సీఈలు,ఎస్ఈ లు, ఈఈ లు, పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు సత్వర న్యాయం : కలెక్టర్ వల్లూరు క్రాంతి

జోగులాంబ గద్వాల, మార్చి 2: జిల్లాలోని గట్టు ఎత్తిపోతల కాలువల కింద భూములు కోల్పోయిన రైతులకు(టజీతీఎవతీబ) సత్వరం న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్(అనీశ్రీశ్రీవఇ-బినీతీ) వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కేటీ దొడ్డి మండలంలోని మల్లాపురం తండా గ్రామ పంచాయతీ కార్యాలయం లో గట్టు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూములు కోల్పోయిన రైతుల అవార్డు విచారణ నిమిత్తం కలెక్టర్ గ్రామంలో పర్యటించి రికార్డులను పరిశీలించారు.కాలువల కింద భూములు కోల్పోయిన రైతులతో ఆమె మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. భూములు అప్పగించిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. గట్టు రిజర్వాయర్(ఐజీబిబిబీ తీవబవతీలతినీతీ) పనులను పరిశీలించి ఇసుక అనుమతి భూసేకరణ సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ కట్ట ను పరిశీలించి ఇసుక, నల్లమట్టి కొరత లేకుండా భూసేకరణ సమస్య లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఆమె మల్లాపురం తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ హైస్కూల్‌ను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో రాములు, ఇరిగేషన్ అధికారి రహీముద్దీన్, తహసీల్దార్ సుందర్ రాజు, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల శిశువుకి అరుదైన సర్జరీ- వైద్యులకు అభినందనలు తెలిపిన మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, మార్చి 2:నిమ్స్ హాస్పిటల్ లో గత నాలుగు రోజులకుగా చిన్నారులకు అరుదైన గుండె సర్జరీలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 8 సర్జరీలు పూర్తయ్యాయి. ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రత్యేక ఆహ్వానం మేరకు బ్రిటన్ నుంచి డాక్టర్ వెంకట రమణ దన్నపునేని నేతృత్వంలోని ఆరుగురు వైద్యుల బృందం నిమ్స్ వైద్యుల, నీలోఫర్ హాస్పిటల్ డాక్టర్స్ పరస్పర సహకారంలో ఈ సర్జరీలు నిర్వహించారు. చిన్నారులకు గుండె సర్జరీలు చేయడం అనేది, ఎంతో క్లిష్టమైనది, ఖరీదైనది. ప్రైవేటు ఆసుపత్రుల్లో దాదాపు 5 లక్షల దాకా అయ్యే ఈ చికిత్సను పేద చిన్నారులకు ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచన. తాజాగా నెల రోజుల వయసున్న శిశువుకు సర్జరీనీ విజయవంతంగా చేశారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ కు చెందిన నెల రోజుల వయసున్న శిశువు (తల్లి ఫాతిమా) ఇటీవల తీవ్ర హృద్రోగ సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. అప్పటికి శిశువు బరువు కేవలం 2.5 కిలోలు. ఆర్టీరియల్ అనాటమీ, మల్టిపుల్ వెంట్రిక్యులార్ సెప్టల్ డిఫెక్ట్స్ తో హాస్పిటల్ లో చేరింది. బ్రిటన్ నిపుణులు, నిమ్స్ వైద్యులు, నీలోఫర్ డాక్టర్లు కలిసి ఒక బృందంగా ఏర్పడ్డారు. గత నెల 28వ తేదీన శిశువుకు ఆర్టీరియల్ స్విచ్ రిపేయిర్, మల్టిపుల్ వీఎస్డీ క్లోజర్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో ఇలాంటి సర్జరీ జరగడం రాష్ట్రంలోనే మొదటిసారి కాగా, శిశువు ప్రస్తుతం ఐసీయూలో ఉంది. క్రమంగా కోలుకుంటుంది.

### మంత్రి హరీశ్ రావు అభినందనలు

అరుదైన సర్జరీ చేసి శిశువు ప్రాణం కాపాడిన నిమ్స్ వైద్యులను ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అభినందించారు. బ్రిటన్ నుంచి ప్రత్యేక వైద్య బృందం వచ్చి నిమ్స్ లో చిన్నారులకు చేసే సర్జరీల్లో పాల్గొనడం, సహకారం అందించడం గొప్ప విషయం. శిశువు త్వరలోనే పూర్తిగా కోలుకొని తల్లి ఒడికి చేరాలని కోరుకుంటున్నానన్నారు మంత్రి.

## విధానం లో సంస్కరణలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం

న్యూ డిల్లీ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పాఠశాల మరియు ఉన్నత విద్య విధానం లో సంస్కరణలకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కొత్త జాతీయ విద్యా విధానం తో దేశ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. కొత్త జాతీయ విద్యా విధానం లో భాగంగా 3 ఏళ్లు ప్రీ స్కూల్ మరియు 12 ఏళ్లు స్కూల్ ఉంటుంది.

కొత్త విధానంలో భాగంగా 4 ఏళ్ల వయసులో నర్సరీ లో విద్యార్థిని జాయిన్ చేయాల్సి ఉంటుంది. 5 ఏళ్ల వయసులో జూనియర్ కేజీ.. 6 ఏళ్ల వయసులో సీనియర్ కేజీ.. 7 ఏళ్ల వయసులో 1వ తరగతి... 8 ఏళ్ల వయసులో 2వ తరగతి లో విద్యార్థుల ఉండాల్సి ఉంటుంది. తప్పనిసరిగా వయసును పరిగణలోకి తీసుకోనున్నారు. 9 ఏళ్ల వయసు లో 3వ తరగతి.. 10 ఏళ్ల వయసు లో 4వ తరగతి.. 11 ఏళ్ల వయసు లో 5వ తరగతి ని విద్యార్థి చదవాల్సి ఉంటుంది.

అలా 15 సంవత్సరాల వయసు లో 9వ తరగతి.. 16 ఏళ్ల వయసు లో 10వ తరగతి చదవాల్సి ఉంటుంది. గతంలో మాదిరిగా 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్ కాకుండా రెగ్యులర్ పరీక్ష విధానం ను అమలు చేయబోతున్నారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు కూడా సెమిస్టర్ విధానంను అమలు చేయబోతున్నారు. 12వ తరగతికి బోర్డ్ ఎగ్జామ్ ను నిర్వహించబోతున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 12వ తరగతి వరకు స్కూల్ ఎడ్యుకేషన్ గా పరిగణలోకి తీసుకుంటున్నారు.

అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం 10వ తరగతి తర్వాత 11 మరియు 12వ క్లాస్ లను ఇంటర్మీడియట్ గా పరిగణిస్తున్నారు. కొత్త విధానంలో 12వ తరగతి తర్వాత 3 సంవత్సరాల డిగ్రీ మరియు 4 సంవత్సరాల డిగ్రీ ఉంటుంది. గతంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత మాత్రమే డిగ్రీ సర్టిఫికెట్ వచ్చేది.

కానీ ఇప్పుడు 12వ తరగతి తర్వాత మొదటి సంవత్సరం గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్.. రెండవ సంవత్సరం తర్వాత డిప్లొమా.. మూడవ సంవత్సరం కూడా పూర్తి చేస్తే డిగ్రీ పట్టా పొందవచ్చు.

మూడు సంవత్సరాల డిగ్రీ తర్వాత మరో ఏడాది కంటిన్యూ చేస్తే పీజీ కూడా పూర్తి అవుతుంది. నాలుగు ఏళ్ల డిగ్రీ కోర్సును పూర్తి చేస్తే నేరుగా పీ హెచ్ డి చేయవచ్చు.

ఈ విధానంలో విద్యార్థులు మధ్యలో చదువు ఆపేసినా కూడా అప్పటి వరకు సర్టిఫికెట్ ను పొందవచ్చు. డిగ్రీని ఏ సంవత్సరంలో ఆపేసి మరో కోర్సును చేసుకోవచ్చు. ఆ తర్వాత మళ్లీ కంటిన్యూ చేసుకునే అవకాశం ఉంది. మొత్తానికి ప్రాథమిక విద్య నుండి మొదలుకుని ఉన్నత విద్య వరకు అన్ని చోట్ల కూడా మార్పులు చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రతిభను మెరుగు పరచడం కోసం ఈ కొత్త విధానం ను అమలు చేస్తున్నారు.




# జీవవైవిధ్య పరిరక్షణకు పునాదులే వన్యప్రాణులు

**(03 మార్చి 'ప్రపంచ వన్యప్రాణుల దినం' సందర్భంగా)**

జనావాసాల్లోకి కోతులు, పొలాల్లోకి చిరుత పులులు, గ్రామాల్లోకి ఎలుగుబంట్లు లాంటి పలు రకాలైన వన్యప్రాణులు అడవుల సాంద్రత తగ్గిన కారణంగా మానవ జాతితో యుద్ధానికి సిద్ధం కావడం నిత్యకృత్యమయ్యింది. అడవులు పలుచబడడం, అటవీ భూములను వ్యవసాయ వినియోగానికి వాడుకోవడం, కలప అక్రమరవాణ, చర్మం/ దంతాలు/గోళ్లు/మాంసం కోసం వన్యప్రాణులను చట్టవ్యతిరేకంగా వేటాడడం అనాదిగా జరుగుతోంది. వన్యప్రాణులు సాధు జంతువులపై పడి గాయపరచడం లేదా చంపేయడమే కాకుండా ప్రజలపైకి దాడి చేయడం నేడు సాధారణ వార్త అవుతున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-15 ప్రకారం పర్యావరణ, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలకు ప్రధాన కారణమైన జీవవైవిధ్య వినాశనాన్ని కట్టడి చేయాల్సిన అగత్యం ఏర్పడిందని నిర్ధారణ చేయబడింది. అడవుల్లో ప్రధాన భాగమైన జంతు, వృక్ష సంపదలతో మానవాళి ఆరోగ్యానికి, సంక్షేమానికి సంబంధించిన ఆర్థిక (ఎకనమిక్), జన్యు (జెనెటిక్), పర్యావరణ సంబంధ (ఎకలాజికల్), శాస్త్రీయ (సైంటిఫిక్), విద్య విషయ (ఎడ్యుకేషనల్), సాంస్కృతిక (కల్చరల్), వినోదాత్మక (ఎంటర్‌టేయిన్‌మెంట్), మానసికోల్లాస (ఈస్థటిక్స్) అంశాలు ఇమిడి ఉంటాయి.

వన్యప్రాణ పరిరక్షణ చర్యలు:

అటవీ ప్రాంత అమూల్య సంపదైన వణ్యప్రాణుల మనుగడకు ఊతం ఇవ్వడం, అరుదైన జీవులను అంతరించకుండా కాపాడుకోవడం, వాటి పెరుగుదలకు చేయూత ఇవ్వడం, వన్యప్రాణుల పరిరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయడం, వన్యప్రాణుల ప్రాధాన్యతలను విద్యార్థులకు వివరించడం, వన్యప్రాణి రక్షణ అవసరాలను సాధారణ ప్రజలకు అవగాహన పరచడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 03 మార్చి రేజున 'ప్రపంచ వన్యప్రాణుల దినం (వరల్డ్ వైలాడ్‌లైఫ్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. 2013లో ఐరాస 68వ సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం 03 మార్చి రోజున ప్రపంచ వన్యప్రాణుల దినం పాటించుట జరుగుతున్నది. 03 మార్చి 1973న నిర్వహించిన 'అంతరించే వన్యప్రాణుల అంతర్జాతీయ వ్యాపార సమావేశాని'కి గుర్తుగా 03 మార్చి తేదీని ఐరాస నిర్ణయించింది. వన్యప్రాణి సంబంధ నేరాలు, అరుదైన జంతు జాతుల అక్రమ వేట లాంటి చర్యలను పూర్తిగా అరికట్టడం మనందరి కర్తవ్యం.

ప్రపంచ వన్యప్రాణుల దినం-2023 నినాదం:

'ప్రపంచ వన్యప్రాణుల దినం - 2023' నినాదంగా 'వన్యప్రాణుల పరిరక్షణకు ప్రపంచ దేశాల భాగస్వామ్యం(పార్ట్‌నర్‌షిప్ ఫర్ వైల్డ్‌లైఫ్ కన్‌జర్వేషన్)' అనబడే అంశాన్ని నిర్ణయించి కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. వృక్ష జంతు సంపదలోని పలు జాతులు అంతరించే దుస్థితిలో ఉండడం గమనిస్తున్నాం. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన 1(పేదరిక నిర్మూలన), 2(జీరో హంగర్), 12(సుస్థిర వినియోగం, ఉత్పత్తులు), 13(వాతావరణ చర్యలు),14(జల జీవులు), 15(భూతల జీవజాతులు)ల ప్రకారం పేదరిక నిర్మూలన, సహజ వనరుల రక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ లాంటి అంశాలు చర్చించడం జరిగింది. ప్రపంచ జీవజాతులలో దాదాపు 8,400 అంతరించే ప్రమాదప అంచున ఉన్నాయని, దాదాపు 30,000 జాతులు అంతరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. రష్యన్ అముర్ జాతి చిరుత పులుల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా నేడు 40కి పడిపోయింది. బ్లాక్ రీనోల సంఖ్య 2,500లకు తగ్గింది. ఇలాంటి స్వల్ప సంఖ్యలో ఉన్న వన్యప్రాణులను రక్షించే చర్యలు తీసుకోనని యెడల ఈ జాతులు అంతరించడానికి మరెంతో సమయం పట్టదని అర్థం అవుతోంది. డైనోసార్స్, సాబర్ టూత్డ్ టైగర్, వూలీ మమ్మాత్, డోడో, గ్రేట్ ఆక్, స్టెల్లర్స్ సీ కౌ, టాన్మానియన్ టైగర్, పాసెంజర్ పీజియన్, బైజీ వైట్ డాల్ఫిన్వెస్ట్, ఆఫ్రికన్ రీనో లాంటి పలు జంతు జాతులు ఇప్పటికే అంతరించి పోయి వాటి ఛాయాచిత్రాలు మాత్రమే చూడాల్సి వస్తున్నది. గత ఐదు శతాబ్దాలలో కనీసం 900 జంతు జాతులు అంతరించాయని తెలుస్తున్నది. వన్యప్రాణుల పరిరక్షణతో మానవాళిలో పలు వ్యాధులు తగ్గడం, పర్యావరణ సంబంధ సమతుల్యత, పోషకాహార లభ్యత, ఔషధ మూలికలు, జీవనోపాధి దొరకడం, ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగ ఉపాధుల కల్పన, మానసిక వికాసం లాంటి అనేక ముఖ్య ప్రయోజనాలు ఉన్నాయి. వన్యప్రాణుల ఆవాసాలైన అడవులను రక్షించడం, అంతరించే జాతులను ప్రత్యేకంగా కాపాడడం, అడవుల నరికివేతను కట్టడి చేయడం, అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, వనమహోత్సవాలను నిర్వహించడం లాంటి సత్వర చర్యలు వన్యప్రాణుల మనుగడకు ఎంతగానో ఉపకరిస్తాయి. వన జీవుల సంపదల నుండి కూడు, గూడు, గుడ్డ అనబడే కనీస అవసరాలు లాంటివి మానవాళికి దక్కుతున్నాయి. ప్రపంచ మానవాళి ఉనికికే ప్రధాన కారణమైన వన్యప్రాణులను కాపాడుతూ, మానవ శ్రేయస్సుకు పునాదులు వేసుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# వ్యవసాయ శాఖపై సి.ఎస్ శాంతి కుమారి సమీక్ష సమావేశం



హైదరాబాద్, మార్చి 2 :: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం బి.ఆర్.కె.ఆర్ భవన్ లో వ్యవసాయ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యానవన శాఖ కమిషనర్ హనుమంత రావు, మార్కెటింగ్, సహకారశాఖ, ఆయిల్ ఫెడ్ , హాకా, గిడ్డంగులు, ఆగ్రోస్ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం వ్యవసాయ అనుకూల విధానాల వల్ల కోటి ఎకరాల మాగాణి లక్ష్యం నెరవేరిందని అన్నారు. సాగునీటి సౌకర్యం, రైతు బంధు, యాంత్రీకరణ, రైతుభీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, వ్యవసాయోత్పత్తుల కొనుగోళ్లు తదితర విప్లవాత్మక పథకాలవల్ల రాష్ట్రంలో వానాకాలం, యాసంగి లతో కలిపి మొత్తం కోటి ఇరవై లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని వివరించారు. వరి అనంతరం, 56.37 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అన్నారు. వీటిలో, వరి ఉత్పత్తిలో తెలంగాణా దేశంలోనే రెండవ స్థానంలో ఉండగా, పత్తి ఉత్పత్తిలో మూడవస్థానంలో నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 65 లక్షల మంది రైతు లబ్దిదారులకు ఇప్పటి వరకు రూ. 65,191 కోట్లను రైతు బంధు కింద పంపిణి చేశామని సి.ఎస్ వెల్లడించారు. రైతు భీమా క్రింద వివిధ కారణాల వల్ల మరణించిన 97,913 మంది రైతు కుటుంబాలకు రూ.4,896 కోట్లు భీమా మొత్తాన్ని అందచేశామని చెప్పారు. రానున్న వానాకాలానికి గాను సరిపడా ఎరువులు, విత్తనాలను ముందస్తుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాల మార్కెటింగ్ పై కఠినంగా వ్యవహరిస్తున్నామని, దీనిలో భాగంగా ఇప్పటి వరకు 551 మందిని అరెస్ట్ చేసి 347 కేసులను నమోదు చేశామని వివరించారు. వీటిలో, 16 మందిపై పీడీ చట్టం కేసులు పెట్టి, 11,872 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పారిశ్రామిక రంగంతో అనుసంధానం చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యవిచ్చే విధంగా విజయ నూనె ఉత్పత్తులకు విస్తృత ప్రచారం గావించడం, పండ్లను సేంద్రియ పద్దతిలో మాగపెట్టడం, వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్యాంపస్ నియామకాలను కల్పించడం లాంటి వినూత్న విధానాలను మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేసారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయ సాంకేతికతను అందచేయడం, అగ్రి స్టార్టప్ లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లు తదితర వినూత్న అంశాలపై డిజిటల్ సర్వీసులను అందించడానికి చీఫ్ సెక్రటరీ చైర్ పర్సన్ గా ప్రత్యేకంగా స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, రెవిన్యూ శాఖ కార్యదర్శి, ఐటి శాఖ కార్యదర్శి ఉంటారని తెలియచేసారు. ఉద్యానవనం రంగంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా కూరగాయల పెంపకంపై రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ కంపెనీల నూనె ఉత్పత్తుల కంపెనీలతో పాటు కల్తీ నూనెలు చెలామణిలో ఉన్నాయని, వీటిని నిరోధించడానికి కల్తీ రహిత విజయ నూనె ఉత్పత్తులను విస్తృతంగా మార్కెటింగ్ చేపట్టాలని శాంతి కుమారి ఆదేశించారు.

# వంట గ్యాస్ ధర భారీగా పెంపు

## -గృహ వినియోగ వంట గ్యాస్‌పై రూ.50 పెంపు

న్యూ ఢిల్లీ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. గృహ వినియోగ గ్యాస్‌తో పాటు కమర్షియల్ గ్యాస్ ధరలను చమురు కంపెనీలు భారీగా పెంచాయి. గృహ వినియోగ వంట గ్యాస్‌పై రూ.50 పెంచాయి. వాణిజ్య సిలిండర్‌పై రూ.350.50 పెరిగింది. పెరిగిన ధరలు బుధవారం నుంచి అమలులోకి వస్తాయని తెలిపాయి. పెరిగిన ధరలతో డొమెస్టిక్ సిలిండర్ ధర దేశ రాజధానిలో రూ.1,103కు చేరింది. వాణిజ్య సిలిండర్ ధర రూ.2,119కి పెరిగింది. హైదరాబాద్‌లో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.1175కి చేరింది. డొమెస్టిక్ గ్యాస్ లిండర్ ధర దాదాపు ఎనిమిది నెలల తర్వాత రూ.50 పెరిగింది. గత ఏడాది జూలై నుంచి ధరలు స్థిరంగా కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్యులు విలవిలలాడుతుండగా.. తాజాగా పెరిగిన ధరలతో మరింత భారంపడనున్నది.

# ఆ రెండు పెద్ద బ్యాంకుల డీల్.. వినియోగదారుపై భారమెంత?

హైదరాబాద్ మార్చ్ 2 : 'సిటీ ఇండియా వినియోగదారు బ్యాంకింగ్ కస్టమర్లకు ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్ సేవలు అందిస్తోంది. సిటీ ఇండియా తన వినియోగదారు బ్యాంకింగ్ వ్యాపారం యాజమాన్యాన్ని మార్చి 1 నుంచి యాక్సిస్ బ్యాంక్ (రిజిస్ట్రేషన్ నంబర్ ఒ65110ఉ ఏ1993ఖఒఅ020769)కి బదిలీ చేసింది'' ఇదీ కొన్ని రోజులుగా సిటీ బ్యాంక్ వినియోగదారులకు వస్తున్న మెసేజ్ లు. దీనివెనుక కథేమిటంటే.. దేశంలో ప్రయివేటు బ్యాంకుల్లో ప్రధానమైనవి.. హెచ్ డీఎఫ్ సీ ఐసీఐసీఐ. వీటి తర్వాతి స్థానం సిటీ యాక్సిస్ బ్యాంకులది. అయితే.. కొంతకాలంగా సిటీ గ్రూప్ హెచ్ డీఎఫ్ సీ ఐసీసీఐ నుంచి పోటీని ఎదుర్కొంటోంది. రేసులో వెనుకబడిపోతోంది. వందేళ్ల చరిత్ర ఉన్నప్పటికీ వ్యాపారంలో పుంజుకోలేకపోతోంది. పరిమిత సంఖ్యలో సేవలు అందించడమూ దీనికి కారణమే. ఈ నేపథ్యంలో సిటీ గ్రూప్ అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. భారత దేశంలోని వినియోగ బ్యాంకింగేతర వ్యాపారాన్ని యాక్సిస్ బ్యాంక్ కు విక్రయించాలని భావించింది. అయితే ఇది సరిగ్గా ఏడాది కిందటి నిర్ణయం. (మార్చి 1) బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది.

సిటీ బ్యాంకుది 120 ఏళ్ల చరిత్ర..

సిటీ బ్యాంకుది 120 ఏళ్ల చరిత్ర. 1902లో కోల్కతాలో మొదలైంది దీని ప్రస్థానం. అందరిలాగే 1985లో వినియోగదారుల వ్యాపారంలోకి దిగింది. ప్రపంచంలోని చాలా దేశాల్లో విస్తరించిన సిటీ బ్యాంక్.. ప్రపంచ వ్యూహంలో భాగంగా భారత్ లోని వ్యాపారాన్ని యాక్సిస్ కు విక్రయించింది. మన దేశానికి చెందిన వ్యాపార వ్యవహారాలే కాక మరో 12 దేశాల్లోని వ్యాపార కార్యకలాపాలను మూసివేస్తామని రెండేళ్ల కిందటే స్పష్టం చేసింది.

### సంపదపైనే సిటీ చూపు.. డీల్ ఎంతంటే..

క్రెడిట్ కార్డులు హౌసింగ్ వెహికిల్ లోన్లు వంటివి రిటైల్ మార్కెట్లు. అయితే ఈ మార్కెట్ నుంచి సిటీ వైదొలగాలని నిశ్చయించుకుంది. ఇదే సమయంలో దాని చూపంతా ' వెల్త్ మేనేజ్మెంట్'పై నిలపనుంది. సిటీ గ్రూప్ భారత బిజినెస్ ను యాక్సిస్ బ్యాంక్ సొతం చేసుకుంది. రిటైల్ వ్యాపారం సహా కవరింగ్ లోన్స్ క్రెడిట్ కార్డులు వెల్త్ మేనేజ్మెంట్ రిటైల్ బ్యాంక్ వ్యాపారాన్ని రూ.11600 కోట్లకు కొనుగోలు చేసింది. కాగా సిటీ బ్యాంక్ కు భారత్ లో 3500 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరంతా యాక్సిస్ లోకి వస్తారు. 18 నగరాల్లోని సిటీ గ్రూప్ 7 కార్యాలయాలు 21 బ్రాంచ్లు 499 ఏటీఎంలు యాక్సిస్ కు దక్కుతాయి.

### 25 లక్షల క్రెడిట్ కార్డులు

సిటీ బ్యాంక్ హోమ్లోన్ పర్సనల్ లోన్ క్రెడిట్ కార్డు సేవింగ్స్ ఖాతాలు బుధవారం నుంచి యాక్సిస్ బ్యాంక్ నియంత్రణలోకి వచ్చాయి. సిటీ బ్యాంక్ కు భారత్ లో 30 లక్షల మంది వినియోగదారులున్నారు. వీరిలో సుమారు 25 లక్షల సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డు యూజర్లు యాక్సిస్లోకి వస్తారు. కాగా ఇకపై కూడా సిటీ ఉత్పత్తులు/ సేవలు బ్రాంచులు ఏటీఎంలు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిటీ మొబైల్ యాప్ను యథావిధిగా ఉపయోగించుకోవచ్చు.

### కార్డులు సహా ఏమీ మారవు..

యాక్సిస్-సిటీ బ్యాంక్ డీల్ తో వినియోగదారుల్లో ఎన్నో అనుమానాలు. క్రెడిట్ కార్డు సంగతి ఏమిటి? సేవింగ్స్ ఖాతా కథేంటి? డెబిట్ కార్డు నంబరు మారుతుందా? ఐఎఫ్ ఎస్ సీ కోడ్ చెక్ బుక్ లు పనిచేస్తాయా? ఇలా ఎన్నో సందేహాలు. అయితే ఇవన్నీ యథావిధిగా కొనసాగుతాయి. అన్నిటికీ మించి క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్లు ఉంటాయా? పోతాయా? వీటికి సమాధానం.. ఇవన్నీ ఏమీ మారవు. సిటీ ఇండియా ద్వారా బీమా పాలసీ తీసుకుంటే ఆ సేవలను యాక్సిస్ కు మళ్లుతాయి. ముఖ్యమైన సంగతి ఏమంటే.. సిటీ బ్యాంక్ వినియోగదారులు ఇవ్వాళ్లి నుంచి యాక్సిస్ ఏటీఎంలను వినియోగించుకోవచ్చు. సిటీబ్యాంక్ ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిస్తాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్లు వర్తిస్తాయి. ఎవరైనా సిటీ బ్యాంక్ హోమ్లోన్ తీసుకున్నా (ప్రైమ్ లెండింగ్ రేట్ బేస్ రేట్ మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్) ఎలాంటి మార్పు ఉండదు. ఏదైనా అప్డేట్ ఉంటే యాక్సిస్ బ్యాంక్ తెలియజేస్తుంది. సిటీ గోల్డ్ పేరిట గ్లోబల్ బ్యాంకింగ్ ప్రివిలేజెస్ మాత్రం ఇకపై కొనసాగవు.

# శ్రీచైతన్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

## -బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్ నర్సింగ్ లోని శ్రీ చైతన్య కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి సాత్విక్ మృతికి కారణమైన కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్ డిమాండ్ చేసారు. నేడు బిసి భవన్ లో మీడియా తో మాట్లాడుతూ అలాగే విద్యార్థి కుటుంబానికి కళాశాల యజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని కటినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులను కటినంగా శిక్షించాలన్నారు. చైతన్య కళాశాల వ్యాపార జ్వాలలో మరో విద్యార్థి సాత్విక్ మృతి చెందిన నేడు అప్రతిహత దాబుణాలపై స్పందించకపోవడం, చర్యలు తీసుకో పోవడం పట్ల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. చైతన్య, నారాయణ తదితర కార్పొరేట్ సంస్థల ఈ అరాచకాలను నియంత్రించడానికి అందుబాటులో మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి ఈ దురాగతాలకు అవకాశాలను కొనసాగించే ప్రభుత్వ విధానాలను తక్షణమే పునః సమీక్షించుకొని తగు చర్యలు ఇప్పటికైనా తీసుకోకపోతేతగు మూల్యం అనివార్యమని ఆయన తెలిపారు .గత రెండున్నర దశాబ్దాలుగా తెలంగాణలోని మధ్యతరగతి ప్రజలు పాలిట శాపమై వారి రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్న ఇటువంటి విద్యాసంస్థలను కొనసాగించడంపై ప్రభుత్వం తక్షణమే కఠిన మార్గదర్శకాలు రూపొందించడమే కాకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశం లో వెంకటేష్, బాలాజీ, సంతోష్, దత్తు పాల్గొన్నారు.

# వేషం మార్చెను...దేశం మారెను..ఐనా ...

న్యూ డిల్లీ మార్చ్ 2(ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశవ్యాప్తంగా పాదయాత్ర వేళ రాహుల్ గాంధీ గుబురు గడ్డంతో భీకరంగా కనిపించాడు. కానీ ఇప్పుడు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఉపన్యాసానికి ముందు రాహుల్ గాంధీ తన లుక్ పూర్తిగా మార్చేశాడు. మొదటిసారిగా తన జుట్టు మరియు గడ్డాన్ని కత్తిరించారు. కాంగ్రెస్ నాయకుడు ఒక వారం పర్యటన కోసం మంగళవారం లండన్లో అడుగుపెట్టారు. ఇందులో తన విద్యాసంస్థ అయిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వనున్నారు.

కేంబ్రిడ్జ్ జడ్జి బిజినెస్ స్కూల్ విజిటింగ్ ఫెలో అయిన రాహుల్ గాంధీ "లెర్నింగ్ టు లిసన్ ఇన్ 21వ శతాబ్దం'' అనే అంశంపై ప్రసంగిస్తారు. హెయిర్ స్టైల్ మార్చిన గడ్డంతో ఉన్న కాంగ్రెస్ ఎంపీ ఫోటోలను సోషల్ మీడియాలో చాలా మంది షేర్ చేశారు కొందరు ఎఔవలిఒనీనీని అనే హ్యాష్ట్యాగ్ని ఉపయోగిస్తున్నారు.

52 ఏళ్ల రాహుల్ ఇటీవల తన 12-రాష్ట్రాల పాదయాత్రలో భాగంగా భారీగా జుట్టు మరియు గడ్డాన్ని పెంచుకున్నాడు. నాలుగు నెలల్లో దాదాపు 4000 కి.మీ పాదయాత్ర చేశాడు.

కేంబ్రిడ్జ్లో రాహుల్ గాంధీ "బిగ్ డేటా అండ్ డెమోక్రసీ'' "ఇండియా-చైనా సంబంధాలు" అనే అంశంపై యూనివర్శిటీ కార్పస్ క్రిస్టీ కాలేజ్ అండ్ కోలో భారతీయ సంతతికి చెందిన ఫెలో ట్యూటర్ డైరెక్టర్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ శ్రుతి కపిలాతో కలిసి ఈ సెషన్లను నిర్వహించాలని యోచిస్తున్నారు.

"కేంబ్రిడ్జి ఈ సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్కు చెందిన భారత ప్రధాన ప్రతిపక్ష నాయకుడు.. ఎంపీ రాహుల్ గాంధీకి స్వాగతం పలకడం ఆనందంగా ఉంది" అని కేంబ్రిడ్జ్ మంగళవారం ట్వీట్ చేసింది.

కాంగ్రెస్ నాయకుడు ఈ ట్వీట్ను పంచుకుంటూ "నా అల్మా మేటర్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఉపన్యాసం ఇవ్వడానికి ఎదురు చూస్తున్నాను. భౌగోళిక రాజకీయాలు అంతర్జాతీయ సంబంధాలు పెద్ద డేటా మరియు ప్రజాస్వామ్యంతో సహా వివిధ డొమైన్లలో కొన్ని ప్రకాశవంతమైన వ్యక్తులతో ఉన్నందుకు సంతోషంగా ఉంది. ." అని రాహుల్ ట్వీట్ చేశాడు.

# సీపీఆర్ ప్రక్రియ ద్వారా కార్డియాలజీ మరణాలను తగ్గించుకోవచ్చు

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : కార్డియాక్ అరెస్టుఎవరికైనా రావొచ్చు.. అది రావడానికి సమయం, సందర్భం లేదు అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మన దేశంలో ఏడాదికి 15 లక్షల మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో చనిపోతున్నారు. ప్రతి రోజు సగటున 4 వేల మంది చనిపోతున్నారు. ఈ చనిపోతున్న వారి సంఖ్యను సీపీఆం ప్రక్రియ ద్వారా తగ్గించుకోవచ్చు. ప్రస్తుతం ప్రతి 10 మందిలో ఒకరు మాత్రమే బతుకుతున్నారు. కానీ సీపీఆర్ ప్రక్రియను విజయవంతం చేయగలిగితే 10 మందిలో ఐదుగురిని బతికించుకోవచ్చని డబ్ల్యూహెచ్‌వోతో పాటు పలు ఆరోగ్య సంస్థలు చెబుతున్నాయి అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

మేడ్చల్ జిల్లాలో సీపీఆర్()శిక్షణను ప్రారంభించిన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. ఒక వ్యక్తి కార్డియాక్ అరెస్టుకు గురైన ఆ కొద్ది నిమిషాల్లో సీపీఆర్ ప్రక్రియను చేయగలిగితే ఎంతో మంది ప్రాణాలను బతికించుకోవచ్చు. తెలంగాణలో సడెన్ కార్డియాక్ అరెస్టు వల్ల ఏడాదికి 24 వేల మంది చనిపోతున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. సీపీఆర్ శిక్షణ బాగా చేయగలిగితే ఇందులో సగం మందిని కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేసేందుకు అవగాహన, శిక్షణ మాత్రమే అవసరం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

సీపీఆర్ శిక్షణను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్, పోలీసు సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీస్‌లో ఉండే సెక్యూరిటీతో పాటు ఇతరులకు కూడా శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తాం. ప్రజల యొక్క విలువైన ప్రాణాలను కాపాడటమే సీపీఆర్ లక్ష్యం. ప్రతి రోజు వ్యాయామం, యోగా చేయాలి. ఇప్పుడు ప్రతి ఒక్కరి లైఫ్ స్టైల్ మారిపోయింది. చెడు అలవాట్లకు అలవాటుపడ్డారు. ఆహారపు అలవాట్లు మారాయి. పని ఒత్తిడి కారణంగా షాక్స్ వస్తున్నాయి. కరోనా తర్వాత కూడా కార్డియాక్ అరెస్టులు పెరిగాయి. ప్రజలు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్య రక్షణ కోసం లైఫ్ స్టైల్‌ను మార్చుకోవాలి. సీపీఆర్ ప్రక్రియపై అందరికీ అవగాహన కల్పిస్తాం. సీపీఆర్‌ను మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల వరకు తీసుకెళ్లేందుకు వైద్యారోగ్య శాఖ కృషి చేస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ నెల ర్యాంకుల్లో అగ్రభాగానా తెలంగాణ జిల్లాలు

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: స్వచ్ఛ సర్వేక్షణ్‌ఫిబ్రవరి నెల ర్యాంకుల్లో తెలంగాణ జిల్లాలు అగ్రభాగానా నిలిచాయి. ఫైవ్, ఫోర్ స్టార్ కేటగిరిల్లో ఫిబ్రవరి మాసానికి సంబంధించిన ర్యాంకుల్లో తెలంగాణ జిల్లాలు ముందు నిలిచి మరోసారి తమ సత్తాను చాటాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ర్యాంకులను బుధవారం స్వచ్ఛ భారత్ అధికారులు ప్రకటించారు. వీటిల్లో 5 స్టార్ కేటగిరిలో తెలంగాణకు చెందిన కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలు ముందు నిలిచాయి. ఇందులో డయ్యూ డామన్, దాద్ర నగర్ హావేళి రాష్ట్రాలకు చెందిన జిల్లాలు మాత్రమే తెలంగాణతో పోటీ పడ్డాయి. మిగిలిన రాష్ట్రాలకు చెందిన ఏ జిలాలు కూడా తెలంగాణకు సమీపంలో కూడా లేవు.4 స్టార్ రేటింగ్‌లో తెలంగాణకు చెందిన పెద్దపల్లి, సిద్ధిపేట జిల్లాలు మూడు, ఐదో స్థానంలో నిలిచాయి. త్రీ స్టార్ రేటింగ్‌లో కొత్తగూడెం జిల్లా ఆరో స్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించి ఆయా జిల్లాల పనితీరు ఆధారంగా, కేంద్రం నిర్దేశించిన ప్రమాణాలను పాటించిన జిల్లాలకు ప్రతి నెలా ర్యాంకులు కేటాయిస్తున్నారు. వన్ స్టార్ నుంచి ఫైవ్ స్టార్ వరకు కేటగిరిలుగా విభజిస్తూ ప్రతి నెలా ఒకటో తేదీన ర్యాంకులు ప్రకటిస్తున్నారు.

# విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీల పెంపు తెలంగాణ ప్రభుత్వం జిఒ జారీ చేయడం పట్ల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్క వెంకట్ యాదవ్ హర్షం వ్యక్తం చేసారు. 6 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు స్కాలర్ షిప్ లు కొనసాగిస్తున్నారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు, నూనెలు, పప్పులు, కూరగాయలు అన్ని ఆహార వస్తువుల ధరలు రెండు రెట్లు -మూడు రెట్లు పెరిగాయి. ఇలా పెరగడంతో హాస్టల్ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారు. ధరలు పెరుగడంతో హాస్టల్ "మెను" పాటించడానికి డబ్బులు సరిపోవడంలేదని గుడ్లు, పండ్లు తగ్గించారు. మరల హాస్టల్ విద్యార్థుల కష్టాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలుమార్లు డైట్ చార్జీలు పెంచాలని వివిధ దఫాలు మంత్రులకు వినిపించుకున్నట్లు వెంకట్ పేర్కొన్నారు. విద్యార్థులు మారని ఆలకించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలు పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం శుభ పరిమాణమని బిసి విద్యార్థి సంఘం తరపున తెలంగాణ ప్రభుత్వానికి బోల్క వెంకట్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ పదవుల కేటాయింపు

## -మహారాష్ట్ర డివిజన్ కోఆర్డినేటర్లను ప్రకటించిన సీఎం కేసీఆర్..

## -యూపీ జనరల్ సెక్రెటరీగా తివారీకి బాధ్యతలు

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్‌ను స్థాపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ విస్తరణపై దృష్టిసారించారు. ముఖ్యంగా రాష్ట్రం తోపాటు దేశ రాజకీయాలపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే ఇతర రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా పలు రాష్ట్రాల్లో పార్టీ నేతలను నియమిస్తున్నారు. ఇటీవలే మహా రాష్ట్ర బీఆర్ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా మానిక్ కదమ్‌ను నియ మించిన పార్టీ అధినేత, సీఎం కేసీ ఆర్.. తాజాగా ఆ రాష్ట్ర డివిజన్ కోఆర్డి నేటర్లను నియమించారు.నాసిక్ డివిజన్ కు దశరథ సావంత్ , పుణె డివిజన్ కు బాలసాహెబ్ జైరాం దేశ్‌ముఖ్ ముంబై డివిజన్ కు విజయ్ తనాజి మోహితే ఔరంగాబాద్ డివిజన్‌కు సోమ్‌నాథ్ థోరట్ నాగ్‌పూర్ డివిజన్ కు ద్యానేష్ వాకుడ్‌కర్ అమరావతి డివిజన్‌కు నిఖిల్ దేశ్‌ముఖ్ ను కోఆర్డి నేటర్లుగా నియమించారు. అదేవిధ ంగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బాధ్యతలను హిమాన్షు తివారీకి సీఎం కేసీఆర్ అప్పగించారు.



# వేంకటేశ్వర స్వామి గుడి బాగు కోసం రూ.7 కోట్ల నిధులు

**- ఈ నిధులతో గుడిని మరింత అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశం**

కామారెడ్డి మార్చ్2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిమ్మాపూర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఈ సభలో సీఎం మాట్లాడుతూ.. గతంలో తాను తిమ్మాపూర్‌కు వచ్చినప్పుడు వేంకటేశ్వస్వామి గుడి ఒక మాదిరిగా ఉండేదని, ఇప్పుడు గుడిచుట్టూ పొలాలు, చెరువుతో ఆహ్లాదకరంగా మారిందని అన్నారు. స్వామివారి కరుణ బాన్సువాడ మీద, యావత్ తెలంగాణ ప్రజానీకం మీద ఉండాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. వేంకటేశ్వర స్వామి గుడి బాగు కోసం రూ.7 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఆలయం కోసం ఎన్ని చేసినా తక్కువేనని, గుడి అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.23 కోట్లు కేటాయించినట్లు పోచారం శ్రీనివాస్ చెప్పారని, దానికి అదనంగా మరో రూ.7 కోట్ల కేటాయిస్తున్నానని, ఈ నిధులతో గుడిని మరింత అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. సమైక్య రాష్ట్రంలో మనం సింగూరు నీళ్లు కోల్పోయామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం చేపట్టడానికిగల కారణాల్లో నిజాంసాగర్ నీళ్లు కూడా ఒకటని అన్నారు. సభాపతి పోచారం అందరికీ ఆత్మీయుడని, అన్ని తెలిసిన వ్యక్తని సీఎం ప్రశంసించారు. ఉద్యమంలో భాగంగా పోచారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. తన నియోజకవర్గ అవసరాల కోసం పోచారం చిన్నపిల్లాడిలా కొట్లాడుతాడన్నారు. ఒక్క బాన్సువాడ ఏరియాలోనే రైతులు రూ.1500 కోట్ల పంట పండిస్తున్నారని స్థానికుల ద్వారా తెలిసిందని సీఎం చెప్పారు. పోచారం నాయకత్వంలో బాన్సువాడ నియోజకవర్గం బాగా అభివృద్ధి చెందిందని, ఈ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందడం కోసం సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్ల నిధులు కేటాయిస్తున్నానని ప్రకటించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే అవకాశం అందరికీ రాదని, తనకు తన ధర్మపత్నితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీనివాస్‌రెడ్డికి, ఆయన ధర్మపత్నికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సీఎం చెప్పారు.

# అయోధ్యలో పర్యటించనున్న శ్రీ అపూర్వ చంద్ర, ఆలయ నిర్మాణ స్థలంలో కార్మికులతో ముఖాముఖి

న్యూఢిల్లీ, మార్చి 2:కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర గురువారం అయోధ్య నగరంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా, రామ మందిర నిర్మాణ స్థలాన్ని ఆయన సందర్శిస్తారు. ఆలయ నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న నిర్మాణ కార్మికులతో ముఖాముఖి మాట్లాడతారు. ఈ ప్రాజెక్టు ద్వారా అందే ఆర్థిక, ఉపాధి అవకాశాల గురించి కూడా స్థానిక ప్రజలతో సంభాషిస్తారు.

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పర్యవేక్షణలో శ్రీ రాముడి ఆలయ నిర్మాణం వేగంగా జరుగుతోంది, చాలా భాగం పూర్తయింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 5 ఆగస్టు 2020న ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.

# ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రిన్సిపాల్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ రాజేష్ మల్హోత్రా



న్యూఢిల్లీ, మార్చి 2:ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ప్రిన్సిపాల్ డైరెక్టర్ జనరల్‌గా శ్రీ రాజేష్ మల్హోత్రా ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. శ్రీ సత్యేంద్ర ప్రకాష్ నుంచి నిన్న శ్రీ మల్హోత్రా నిన్న బాధ్యతలను తీసుకున్నారు.

1989 ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఐఐఎస్) బ్యాచ్‌కు చెందిన అధికారి శ్రీ రాజేష్ మల్హోత్రా జనవరి 2018 నుండి ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్నారు. క్లిష్టమైన కొవిడ్-19 మహమ్మారి సంక్షోభ సమయంలో ప్రజలకు ఉపశమనం ఇవ్వడానికి మరియు ఆర్థిక సమతుల్యతను కొనసాగించడానికి భారత ప్రభుత్వం ప్రకటించిన వివిధ ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీల ప్రకటన సమయంలో మంత్రిత్వ శాఖలోని మీడియా మరియు కమ్యూనికేషన్ విధానాన్ని ఆయన సమర్థవంతంగా నడిపించారు.

ఫైనాన్స్, కంపెనీ వ్యవహారాలు, వ్యవసాయం, ఇంధనం, బొగ్గు, గనులు, కమ్యూనికేషన్స్ ఉ ఐటీ, వస్త్రాలు, కార్మిక, నవీన ఉ పునరుత్పాదకతతో సహా వివిధ కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/ విభాగాల మీడియా ఉ కమ్యూనికేషన్ వ్యూహాల ప్రణాళిక మరియు అమలులో శ్రీ మల్హోత్రాకు 32 సంవత్సరాల కార్యాచరణ అనుభవం ఉంది. అలాగే భారత ఎన్నికల సంఘానికి అనుబంధంగా 21 సంవత్సరాలు (1996-2017) మీడియా ఉ కమ్యూనికేషన్ ఇన్ ఛార్జ్‌గా ఆయన విధులు నిర్వహించారు. ఈ పదవీకాలంలో శ్రీ మల్హోత్రా 12 మంది చీఫ్ ఎలక్షన్ కమిషనర్లతో కలిసి పనిచేశారు. ఈ క్రమంలో ఆయన ఆరు లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలకు మీడియా ఉ కమ్యూనికేషన్ వ్యూహాల ప్రణాళిక మరియు అమలులో కీలకం వ్యవహరించారు. అలాగే కేంద్రం ఎన్నికల సంఘం నిర్వహించిన రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలతో పాటు అనేక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాధ్యతలు నిర్వహించారు.

శ్రీ మల్హోత్రా గజియాబాద్‌లోని ఐఎంటీ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్‌తో పాటు హైదరాబాద్ నల్సర్ నుండి మీడియా చట్టాలలో పోస్ట్-గ్రాడ్యుయేట్ డిప్లొమాలను పొందారు. అంతేకాకుండా యుకెలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో థామ్సన్ ఫౌండేషన్ వద్ద మీడియా మేనేజ్‌మెంట్ ఉ స్ట్రాటజీస్ నుండి పబ్లిక్ పాలసీ విశ్లేషణపై స్వల్పకాలిక కోర్సును పూర్తి చేశారు. అలాగే ఐఐఎం లక్నో న్యూఢిల్లీలో నిర్వహించిన 'మార్కెటింగ్: ది విన్నింగ్ కాన్సెప్ట్స్ ఉ ప్రాక్టీసెస్'లో భాగమయ్యారు. దీంతో పాటు ఆయన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటేరియస్ ఫెలో మెంబర్. అలాగే లా డిగ్రీని కూడా పొందారు.

ప్రభుత్వానికి, మీడియాకు మధ్య ప్రతినిధిగా కమ్యూనికేషన్ ఛానెల్లను విజయవంతంగా నిర్వహించిన అనుభవం శ్రీ మల్హోత్రాకు ఉంది. తన విశిష్ట కెరీర్‌లో ఆయన వివిధ మంత్రిత్వ శాఖలలో తన వైవిధ్యమైన పనుల సమయంలో సంక్షోభ పరిస్థితులను విజయవంతంగా నిర్వహించారు. అలాగే సరైన దృక్పథం/ సమాచారం మాత్రమే మీడియాకు అందజేశారన్న ఖ్యాతి ఉంది. అంతర్జాతీయ సమావేశాలు/ సంఘటనల్లో మీడియా కవరేజీని సమన్వయం చేయడంలో అతనికి విస్తృత అనుభవం ఉంది. ఎందుకంటే ఆయన తన కెరీర్లో భారత ప్రభుత్వానికి చెందిన పలు మంత్రిత్వ శాఖల్లో అంతర్భాగంగా ఉన్నారు.

# ఫిబ్రవరి 2023లో రూ.1,49,577 కోట్ల స్థూల జీఎస్టీ రాబడి

న్యూఢిల్లీ, మార్చి 2:ఫిబ్రవరి 2023 నెలలో సేకరించిన స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,49,577 కోట్లు. అందులో సి జీఎస్టీ రూ.27,662 కోట్లు, ఎస్జీఎస్టీ రూ.34,915 కోట్లు, ఐజీఎస్టీ రూ.75,069 కోట్లు (వస్తువుల దిగుమతులపై సేకరించిన రూ.35,689 కోట్లతో సహా). దీనితో పాటు సేకరించిన సుంకం రూ.11,931 కోట్లు (వస్తువుల దిగుమతిపై సేకరించిన ?792 కోట్లతో సహా).

ఐజీఎస్టీ నుండి సిజీఎస్టీకి రూ.34,770 కోట్లు, ఎస్జీఎస్టీకి రూ.29,054 కోట్లు సాధారణ సెటిల్‌మెంట్‌గా ప్రభుత్వం సర్దుబాటు చేసింది. ఫిబ్రవరి 2023 నెలలో సాధారణ సెటిల్‌మెంట్ల తర్వాత కేంద్రం, రాష్ట్రాల మొత్తం ఆదాయం సిజీఎస్టీకి రూ.62,432 కోట్లు, ఎస్జీఎస్టీ కి రూ.63,969 కోట్లు. అదనంగా, జూన్ 2022 నెలకు రూ.16,982 కోట్లు, మునుపటి కాలానికి ఏజీ ధృవీకరించబడిన గణాంకాలను పంపిన రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు రూ.16,524 కోట్ల జీఎస్టీ పరిహారాన్ని కేంద్రం విడుదల చేసింది.

2023 ఫిబ్రవరి నెల ఆదాయాలు గత ఏడాది ఇదే నెలలో వచ్చిన జీఎస్టీ ఆదాయాల కంటే 12% ఎక్కువ, ఇది రూ. 1,33,026 కోట్లు. నెలలో, వస్తువుల దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయాలు 6% ఎక్కువగా ఉన్నాయి మరియు దేశీయ లావాదేవీల ద్వారా వచ్చే ఆదాయాలు (సేవల దిగుమతితో సహా) గత సంవత్సరం ఇదే నెలలో ఈ మూలాధారాల నుండి వచ్చిన ఆదాయం కంటే 15% ఎక్కువగా ఉన్నాయి. జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుండి ఈ నెలలో అత్యధికంగా రూ.11,931 కోట్ల సెస్ వసూలు జరిగింది. సాధారణంగా, ఫిబ్రవరి నెల 28 రోజులలో ఉండటం వలన, రాబడి తక్కువగా ఉంటుంది.

దిగువ చార్ట్ ప్రస్తుత సంవత్సరంలో నెలవారీ స్థూల జీఎస్టీ ఆదాయాల ట్రెండ్‌లను చూపుతుంది. ఫిబ్రవరి 2022తో పోలిస్తే ఫిబ్రవరి 2023 నెలలో ప్రతి రాష్ట్రంలో సేకరించబడిన జీఎస్టీ రాష్ట్రాల వారీ గణాంకాలను ఈ పట్టిక వివరిస్తుంది.

# నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ (ఎన్‌వైపిఎఫ్) ఫైనల్స్‌లో ప్రసంగం చేసిన శ్రీ నిసిత్ ప్రమాణిక్

న్యూఢిల్లీ, మార్చి 2:న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఈ రోజు ప్రారంభమైన నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ (ఎన్‌వైపిఎఫ్) ఫైనల్స్‌లో యువజన మరియు క్రీడల వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ నిసిత్ ప్రమాణిక్ ప్రసంగించారు. మొదటి రోజు పోటీ సెషన్ కొనసాగింపు నిర్వహించబడింది.

రాష్ట్ర యూత్ పార్లమెంట్ (ఎస్‌వైపి)లో 29 మంది విజేతలకు ఈ రోజు శ్రీ అనురాగ్ శర్మ, పార్లమెంటు సభ్యుడు, శ్రీ మనోజ్ తివారీ, పార్లమెంటు సభ్యుడు, పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ సీనియర్ సలహాదారు శ్రీ కంచన్ గుప్తాతో కూడిన జాతీయ జ్యూరీ ముందు మాట్లాడే అవకాశం లభించింది. ఈ సందర్భంగా శ్రీ నిసిత్ ప్రమాణిక్ మాట్లాడుతూ పాల్గొన్నవారి అభిప్రాయాలు దేశానికి మార్గదర్శకంగా కూడా పనిచేస్తాయన్నారు. యువతలో ఉన్న ఉత్సాహం, శక్తి భారత్‌ను ఆర్థికంగా సాధికారత కలిగిన దేశంగా మారుస్తాయని చెప్పారు. "ఈ దేశ ప్రజాస్వామ్యం ఎంత శక్తివంతంగా ఉందో యువత దృష్టి అంత శక్తివంతమైనది మరియు యువత ప్రజాస్వామ్య నైతికతను మరింత బలపరుస్తుంది" అని ఆయన అన్నారు. ప్రపంచంలో భారతదేశం తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరుచుకుంటూ ఆత్మనిర్భర్‌గా మారుతోందని, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నిర్దేశంలో భారతదేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడంలో దేశంలోని యువతకు ప్రధాన పాత్ర ఉంటుందని మంత్రి తెలిపారు.

# సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై యూఎన్‌ఈపీ, ఆర్టీఎస్‌ఓఐ, ఐఐటీటీఎం సహకారంతో హైదరాబాద్ లో ప్రాంతీయ వర్క్ షాప్




న్యూఢిల్లీ, మార్చి 2:సుస్థిరమైన, బాధ్యతాయుతమైన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయాల్సిన చర్యలను చర్చించడానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, ట్రావెల్ మేనేజ్మెంట్ (ఐఐటిటిఎం), యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం (యుఎన్ఇపి), బాధ్యతాయుత పర్యాటక సొసైటీ ఆఫ్ ఇండియా (ఆర్టీఎస్ఓఐ) సహకారంతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2023 ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లో మూడవ ప్రాంతీయ ప్రాంతీయ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్ షాప్ కు దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, లక్షద్వీప్, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ నుంచి సీనియర్ ప్రభుత్వ అధికారులు, పర్యాటక పరిశ్రమ భాగస్వాములు హాజరయ్యారు.

వర్క్ షాప్ ను ఇండియా టూరిజం బెంగళూరు/ బెంగళూరు రీజినల్ డైరెక్టర్ శ్రీ మహమ్మద్ ఫరూక్ ప్రారంభించారు. వనరుల పరిమితిని పరిగణనలోకి తీసుకొని పర్యావరణ వ్యవస్థను పరిరక్షిస్తూ పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి చర్యలు అమలు జరగాలన్నారు.

పర్యాటక రంగం సుస్థిర అభివృద్ధి సాధించడానికి రూపొందించిన పథకాలు కార్యరూపం దాల్చడానికి చర్యలు అమలు జరగాలని ఐఐటిటిఎమ్ డైరెక్టర్ శ్రీ అలోక్ శర్మ అన్నారు. పర్యాటక రంగం సుస్థిర అభివృద్ధి సాధించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల వివరాలు తెలియజేయడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రాంతీయ వర్క్ షాప్ ని ఏర్పాటు చేశామన్నారు. .దేశంలో పర్యాటక రంగం అభివృద్ధి సాధించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ క కేంద్ర ప్రాయోజిత పథకంగా అమలు చేస్తున్న స్వదేశ్ దర్శన్ 1.0 పథకం వివరాలను పర్యాటక మంత్రిత్వ శాఖ శ్రీ అరవింద్ విశ్వనాథన్ వివరించారు. స్వదేశ్ దర్శన్ 1.0 సాధించిన విజయాలను వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద అమలు చేయనున్న పథకాల వివరాలను తెలిపారు. పర్యాటక రంగం సుస్థిర అభివృద్ధి సాధించడానికి స్వదేశ్ దర్శన్ 2.0 పథకం సహకరిస్తుందన్నారు.

పర్యాటకులను చైతన్యవంతులను చేయడం, బాధ్యతాయుతమైన పర్యాటక రంగం ఆవశ్యకత అంశంపై ఆర్ టిఎస్ ఒఐ ప్రతినిధి శ్రీమతి మృదుల తంగిరాల ప్రతినిధులతో చర్చించారు. బాధ్యతాయుత పర్యాటకుల కోసం రూపొందించిన కార్యక్రమాన్ని వివరించిన శ్రీమతి మృదుల బాధ్యతాయుత ప్రవర్తనపై పర్యాటకులకు అవగాహన కల్పించడానికి అమలు చేయాల్సిన చర్యలు వివరించారు. పర్యాటక అభివృద్ధికి, పర్యాటక రంగంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి, 2021 నవంబర్ లో జరిగిన కాప్ 26 సమావేశాల్లో వాతావరణ మార్పులపై ఆమోదించిన గ్లాస్గో డిక్లరేషన్ అమలు చేయడానికి జరుగుతున్న చర్యలను యుఎన్ఇపి కి చెందిన కౌశిక్ చంద్రశేఖర్ వివరించారు. పర్యాటక రంగంలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించడం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కోసం రాష్ట్ర స్థాయిలో అమలు చేయాల్సిన చర్యలు, జారీ చేసిన మార్గదర్శకాలను వివరించారు. ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కౌశిక్ చంద్రశేఖర్ కోరారు. దక్షిణాదికి చెందిన రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక శాఖల ప్రతినిధులు తమ అత్యుత్తమ సుస్థిర పర్యాటక పద్ధతులను వివరించారు. రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న అనేక బీచ్ లు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లను పొందడం, పెద్ద సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించి సాధించిన ఆర్థికాభివృద్ధి, బాధ్యతాయుతమైన పర్యాటక రంగం అభివృద్ధికి అమలు చేస్తున్న చర్యలు, గ్రామీణ పర్యాటక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న చర్యలు,తమ ప్రాంతాల్లో పర్యాటక ప్రాంతాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించేలా చూసేందుకు చేపట్టిన కార్యక్రమాలను రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల అధికారులు వివరించారు. సెంట్రల్ నోడల్ ఏజెన్సీ ఫర్ సస్టైయినబుల్ టూరిజం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్ పాల్గొనేవారికి సస్టెయినబుల్ టూరిజం స్టాండర్డ్ ఫర్ ఇండియా (ఎస్టీసీఐ) ముఖ్యాంశాలను వివరించారు. బాధ్యతాయుత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రతినిధులు ట్రావెల్ ఫర్ ఎల్ఐఎఫ్ఇ ప్రతిజ్ఞ తీసుకున్నారు. సుస్థిర పర్యాటకాన్ని అమలు చేయడానికి అనుసరిస్తున్న వినూత్న విధానాలు, దక్షిణాది ప్రాంతాలలోని వివిధ ప్రాంతాల్లో సాధించిన విజయాలను పర్యాటక రంగం ప్రతినిధులు వివరించారు. తాము అమలు చేసిన విధానాలు సానుకూల ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు.. సుస్థిరత అభివృద్ధి సాధించడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి అభివృద్ధి సాధించాలని ఐహెచ్ సీఎల్ గ్రూప్ కు చెందిన తాజ్ కృష్ణ తెలిపారు.

సాహస పర్యాటక రంగం, వారసత్వ పర్యాటక రంగం, బీచ్ టూరిజం అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలు, అమలు చేయాల్సిన కార్యక్రమాలను ప్రతినిధులు చర్చించారు. జీ-20 అధ్యక్ష హోదాలో భారతదేశం హరిత పర్యాటక రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి కృషి చేయాలని ప్రతిపాదించింది. పర్యాటక రంగం సుస్థిర అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు ప్రాంతీయ వర్క్ షాప్ ల నిర్వహణ ద్వారా మరింత పటిష్టంగా అమలు చేయడానికి దోహదపడతాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగానికి తగిన ప్రాధాన్యత కల్పించడానికి పర్యాటక రంగంపై ఏర్పాటైన వర్కింగ్ గ్రూప్ కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోంది. సుస్థిరత లక్ష్యాలను సాధించే దిశగా పర్యాటక మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు, పరిశ్రమ వర్గాల ద్వారా జరుగుతున్న ప్రయత్నాలు మరింత పటిష్టంగా అమలు జరగడానికి ఈ వర్క్ షాప్ దోహదపడుతుంది. .

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలి

**- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్**

ఖమ్మం, మార్చి 2:(నేటినిజం ప్రతినిధి): పేద ప్రజల నిత్యవసరాల్లో ముఖ్యమైన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో బాదావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన కానుక ఈ సిలిండర్ ధరల పెంపు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ దేశ ప్రజలపై కక్షపూరితంగా ప్రతి బడ్జెట్ తర్వాత గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ధ్వజమెత్తారు. తాజాగా గ్యాస్ బండపై రూ.50 భారం మోపడంతో సిలిండర్ ధర రూ.1155కు చేరిందన్నారు. ప్రధాని మోదీ వచ్చిన తర్వాత గత ఎనిమిదేండ్లలో రూ.745 గ్యాస్ ధర పెరిగిందని, దీని వల్ల నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయన్నారు. కేంద్రం విమాన చార్జీలు తగ్గించిందని, విమానాల్లో పేదలు వెళ్తారా అని ప్రశ్నించారు. ఏటా బడ్జెట్‌లో సబ్సిడీ నిధులను కేంద్రం తగ్గిస్తున్నదని దీంతో గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోదీకి పాలించే హక్కు లేదని..గత 9సంవత్సరాలుగా సామాన్య, మధ్య తరగతి ప్రజలును అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్న ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేదల నడ్డి విరిచే ప్రధాని ఎవరికీ అవసరం లేదన్నారు. నిత్యం పెరుగుతున్న ధరలతో పేదల బ్రతుకులు దుర్భరంగా మారాయని, పెరిగిన ధరలను తగ్గించేవరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ మహిళలు స్వచ్ఛందంగా పాల్గొనాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.

# పేదింటి బిడ్డకు అండగా డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్

**- పదివేలరూపాయలు ఆర్థికసాయం**



ఖమ్మం, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): కూసుమంచి మండలం జిల్లాచెరువు గ్రామానికి చెందిన భీమయ్య కుమార్తె హారతి-సాయి వివాహానికి 10 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, సర్పంచ్ కొండ సత్యం, ఎంపీటీసీ అంబాల శీను, గ్రామ శాఖ అధ్యక్షుడు గోపి మల్లేశం, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తారక్ కి నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ




ఖమ్మం, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): ఇటీవలే మృతి చెందిన ప్రముఖ చలనచిత్ర నటుడు దివంగత నందమూరి తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఫిల్మ్ నగర్ క్లబ్ నందు నిర్వహించిన తారకరత్న సంతాప సభ కార్యక్రమానికి హాజరై తారక్ కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మకు జగన్ శాంతి లేకుండా చేస్తున్నారు

**- కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు**

అమరావతి మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మకు జగన్ శాంతి లేకుండా చేస్తున్నారని రేణుకా చౌదరి విమర్శించారు. గతంలోనూ జగన్ పిచ్చి వేషాలు వేసేవారని, తండ్రిగా వైఎస్సార్ బయటకు రాకుండా కాపాడారని ఒఃఔ ప్రత్యేక ఇంటర్వ్యూలో రేణుకా చౌదరి చెప్పారు. బంగారం లాంటి రాష్ట్రం నాశనం అయిపోతోందని, సుప్రీంకోర్టు తీర్పులను కూడా లెక్కచేయడం లేదని రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంపై సుప్రీంకోర్టు ఎందుకు సుమోటోగా యాక్షన్ తీసుకోవడం లేదు? అని ఆమె అన్నారు. అధిష్టానం ఆదేశిస్తే విజయవాడ పార్లమెంట్ నుంచి పోటీచేస్తానని రేణుకా చౌదరి అన్నారు. పేర్ల మార్పుతో ఎన్టీఆర్ కీర్తి తగ్గుతుందని, వైఎస్సార్ కీర్తి పెరుగుతుందనుకోవడం పొరపాటు అని రేణుకా చౌదరి తెలిపారు. 'రాష్ట్రానికి ఫస్ట్ ఓ యూనివర్సిటీని తీసుకురండి.. అప్పుడు మీ పేరో.. మీ తాత పేరో పెట్టుకోండి' అని జగన్‌కు రేణుకా చౌదరి సూచించారు. అమరావతి రైతులకు ఎంత అడ్డంపడితే అంతగా వారి ఉద్యమం బల పడుతుందని, ఈ ఉద్యమం ద్వారా రైతు గౌరవాన్ని పెంచారని.... రైతులకు కులం లేదని ఆమె అన్నారు. ఏ క్షణం అయినా రాజధాని రైతులు పిలిస్తే తాను వస్తానని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు చెప్పినా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు ముఖ్యమంత్రిపై యాక్షన్ తీసుకోవాలని లేకపోతే ప్రజలే సహాయనిరాకరణ చేస్తారని హెచ్చరించారు. చంద్రబాబు ఏదో ఒక సైబరాబాద్‌ను తయారు చేశా రని.. ఆయన వల్ల అంతో ఇంతో లాభం కలిగిందని రేణుకా చౌదరి చెప్పారు.

# గ్రామీణ ఆర్థిక సర్వే



మెదక్, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి):గ్రామీణ ఆర్థిక సర్వే లో భాగంగా జాతీయ స్థాయిలో గ్రామీణ ప్రజల అవసరాలు, జీవనశైలి, విద్య, వైద్య వినియోగాలు, సాంకేతికత, విద్యుత్ పరికరాల వినియోగం తీరుతెన్నులపై సర్వే నిర్వహించామని ముఖ్య ప్రణాళికాధికారి మహమ్మద్ ఖాసీం తెలిపారు. జాతీయ గణాంక సంస్థ ద్వారా ఎంపిక చేసిన పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో గురువారం నాడు ఇంటింటికి వెళ్లి ఆయుష్ వినియోగం, ఆదాయ వ్యయాల తీరుతెన్నులు, కుటుంబ సభ్యుల వివరాలు, తదితర వాటిని సేకరించామని వాటిని 79 వ ఫారంలో పూరించి అర్థ గణాంక శాఖకు సమర్పిస్తామన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామీణ ప్రజల తలసరి వినియోగం, తలసరి వ్యయాల వివరాలు తెలుస్తాయని అన్నారు. ఆరోగ్యం, సంక్షేమం, ఆరోగ్య శ్రీ, తాగునీరు, నిత్యావసరాల ఖర్చులు తదితర అంశాల మీద ప్రభుత్వాలు విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఉప గణాంకాధికారి వెంక టేష్, సహాయ గణాంక అధికారి సురేష్, మండల గణాంకాధికారి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాలకు సంబంధించిన ప్రణాళిక రచన, అభివృద్ధి మరియు పారిశుధ్యం' అనే అంశంపై ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 2:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'పట్టణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రణాళిక రచన లో శ్రద్ధ' అనే అంశం పై బడ్జెటు అనంతర కాలం లో ఏర్పాటైన ఒక వెబినార్ ను ఉద్దేశించి ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావశీలమైన విధం గా అమలు పరచడం కోసం ఉపాయాల ను మరియు సూచనల ను కోరుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న బడ్జెటు అనంతర వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ ఆరో వెబినార్ గా ఉంది.

వెబినార్ లో పాలుపంచుకొన్న వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం అనంతరం దేశం లో ఇంతవరకు ప్రణాళిక యుక్తమైన నగరాలు ఒకటో లేదా రెండో మాత్రమే ఉండడం విచారకరం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 75 సంవత్సరాల లో 75 ప్రణాళిక యుక్త నగరాల ను అభివృద్ధి పరచడం అంటూ జరిగి ఉండి ఉంటే, ప్రపంచం లో భారతదేశం యొక్క స్థానం పూర్తి భిన్నం గా ఉండేది అని ఆయన అన్నారు. 21 వ శతాబ్దం లో భారతదేశం లో శరవేగం గా మారుతున్నటువంటి వాతావరణం లో చక్కని ప్రణాళిక తో కూడిన నగరాలు ఏర్పడడం తక్షణావసరం అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. క్రొత్త నగరాల అభివృద్ధి మరియు ఇప్పటికే ఉన్న నగరాల లో సేవల ను ఆధునికీకరించడం అనేవి రెండూ పట్టణ ప్రాంతాల అభివృద్ధి లో ప్రధానమైన విషయాలు అని ప్రధాన మంత్రి నొక్కి చెప్తూ, దేశం లో ప్రతి ఒక్క బడ్జెటు లో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి ప్రాధాన్యాన్ని కట్టబెట్టడమైంది అని ప్రముఖం గా ప్రస్తావించారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి సంబంధించినటువంటి ప్రమాణాల కు గాను ఈ సంవత్సరం బడ్జెటు లో 15,000 కోట్ల రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రకటించిన సంగతి ని ఆయన తెలియజేస్తూ, దీనివల్ల ప్రణాళిక యుక్త పట్టణీకరణ జోరు అందుకొంటుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

పట్టణ ప్రాంతాల అభివృద్ధి లో ప్రణాళిక రచన కు మరియు పరిపాలన కు ఉన్నటువంటి ప్రముఖ పాత్ర ను గురించి ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. నగరాల కు సంబంధించినంత వరకు పేలవమైన రీతి లో ప్రణాళిక రచన గాని, లేదా ప్రణాళికలు సిద్ధం అయినప్పటికీ అమలు లో సరి అయిన జాగ్రత్తలు లోపించినా గాని భారతదేశం యొక్క అభివృద్ధి యాత్ర లో పెను సవాళ్ళు ఎదురుకావచ్చని ఆయన అన్నారు. స్థలపరమైన ప్రణాళిక రచన, రవాణా పరమైన ప్రణాళిక రచన, ఇంకా పట్టణ ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పన వంటి రంగాల లో తదేక శ్రద్ధ తో పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాల లో అర్బన్ ప్లానింగు కు సంబంధించినటువంటి ఇకో-సిస్టమ్ ను ఏ విధం గా బలపరచాలి, ప్రైవేటు రంగం లో అందుబాటు లో ఉన్న ప్రావీణ్యాన్ని ఏ విధం గా అర్బన్ ప్లానింగు లో సరి అయిన రీతి లో ఉపయోగించుకోవాలి అనే విషయాల తో పాటు ఒక కొత్త స్థాయి కి అర్బన్ ప్లానింగు ను తీసుకు పోయేటట్లు గా ఒక ఉత్కృష్టత కేంద్రాన్ని ఏ విధం గా అభివృద్ధి చేయాలి అనే మూడు ప్రధానమైన ప్రశ్నల పైన దృష్టి ని సారించవలసింది గా వెబినార్ లో పాలుపంచుకొన్న వారి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు మరియు పట్టణాల స్థానిక సంస్థ లు ప్రణాళిక యుక్తమైనటువంటి పట్టణ ప్రాంతాల ను తయారు చేయగలిగినప్పుడు మాత్రమే అభివృద్ధి చెందిన దేశం కోసం అవి వాటి వంతు తోడ్పాటుల ను అందించగలుగుతాయి అని ఆయన అన్నారు. "పట్టణ ప్రాంత సంబంధి ప్రణాళిక రచన అనేది అమృత కాలం లో మన నగరాల భవిష్యత్తు ను నిర్ధారిస్తుంది; మరి చక్కని ప్రణాళిక తో కూడిన నగరాలు మాత్రమే భారతదేశం యొక్క భవిష్యత్తు ను ఖాయం చేయగలుగుతాయి"అని ప్రధాన మంత్రి అన్నారు. ఒక మెరుగైన ప్రణాళిక రచన ఉన్నప్పుడే మన నగరాలు శీతోష్ణ స్థితి సంబంధి ఆటుపోటుల ను తట్టుకొనే విధం గాను, నీటి విషయం లో సురక్షితం గాను ఉండగలుగుతాయి అని కూడా ఆయన అన్నారు.

జిఐఎస్ అండ గా ఉండేటటువంటి మాస్టర్ ప్లానింగ్, వేరు వేరు రకాల తో కూడినటువంటి ప్రణాళిక రచన ఉపకరణాల ను అభివృద్ధపరచడం, నైపుణ్యం కలిగినటువంటి మానవ వనరులు మరియు సామర్థ్యాల పెంపుదల వంటి రంగాల లో నిపుణులు వారు పోషించగలిగినటువంటి భూమిక ఏమిటి అనే దానితో పాటు సరిక్రొత్త ఆలోచనల తో ముందుకు రావాలని ప్రధాన మంత్రి అభ్యర్థించారు. నిపుణుల యొక్క ప్రావీణ్యం పట్టణ ప్రాంతాల స్థానిక సంస్థల కు ఎంతో అవసరం, మరి ఈ విధం గా అనేక అవకాశాలు అందివస్తాయి అని ఆయన అన్నారు.

నగరాల అభివృద్ధి లో రవాణా సంబంధి ప్రణాళిక రచన అనేది ఒక ముఖ్యమైన అంశం అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. మన నగరాల లో గతిశీలత అనేది ఎటువంటి అంతరాయాల కు తావు లేనటువంటిది గా ఉండాలి అని ఆయన అన్నారు. 2014 వ సంవత్సరాని కి పూర్వ కాలం లో దేశం లో మెట్రో కనెక్టివిటీ ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఇప్పుడున్న ప్రభుత్వం అనేక నగరాల లో మెట్రో రైల్ సదుపాయాన్ని అందించే విషయం లో కృషి చేసిందని, మరి మెట్రో నెట్ వర్క్ కనెక్టివిటీ పరం గా చూసినప్పుడు అనేక దేశాల ను అధిగమించిందని పేర్కొన్నారు. మెట్రో నెట్ వర్కు ను పటిష్ఠ పరచవలసిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటిస్తూ, సంధాన సదుపాయాన్ని ప్రజలందరి కీ సమకూర్చాలి అన్నారు. నగరాల లో రహదారుల విస్తరణ, గ్రీన్ మొబిలిటీ, ఎత్తు గా నిర్మించినటువంటి రహదారులు మరియు చౌరస్తా ల మెరుగుదల వంటి చర్యల ను రవాణా సంబంధి ప్రణాళిక రచన లో ఒక భాగం గా తప్పక చేర్చవలసింది అని కూడా ఆయన అన్నారు.

"భారతదేశం తన చక్రీయ ఆర్థిక వ్యవస్థ ను పట్టణ ప్రాంతాల అభివృద్ధి కి ఒక మూలాధారం గా తీర్చిదిద్దుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. మన దేశం లో నిత్యం బ్యాటరీ సంబంధి వ్యర్థ పదార్థాలు, విద్యుత్తు సంబంధి వ్యర్థ పదార్థాలు, వాహనాల కు సంబంధించిన వ్యర్థ పదార్థాలు, వాహనాల చక్రాలు మరియు వచ్చిఎరువు కు సంబంధించిన వ్యర్థాలు వంటి పట్టణ ప్రాంతాల లో ఉత్పన్నం అవుతున్న వ్యర్థ పదార్థాలు వేల టన్నుల కొద్దీ ఉంటున్నాయి అని వివరించారు. 2014 వ సంవత్సరం లో 14 నుండి 15 శాతం చెత్త ను మాత్రమే శుద్ధి చేయడం తో పోల్చి చూస్తే ప్రస్తుతం 75 శాతం వ్యర్థాల ను శుద్ధి చేయడం జరుగుతోంది అని ఆయన తెలియ జేశారు. ఈ విధమైనటువంటి చర్య ను ఇదివరకు తీసుకొని ఉండి ఉంటే గనుక భారతదేశం లోని నగరాల అంచు ప్రాంతాల లో చెత్త చెదారం గుట్టలు గుట్టలు గా పేరుకుపోయి ఉండేది కాదు అని ఆయన అన్నారు. వ్యర్థ పదార్థాల శుద్ధి ప్రక్రియ ద్వారా నగరాల కు చెత్త కుప్పల బారి నుండి విముక్తి ని కల్పించే కృషి సాగుతోంది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఇది అనేక పరిశ్రమల కు రీసైకిలింగ్ మరియు సర్క్యులారిటీ సంబంధి అవకాశాల ను విస్తారం గా అందించనుందన్నారు. ఈ రంగం లో విశేషం గా పాటుపడుతున్నటువంటి స్టార్ట్-అప్స్ కు సమర్థన ను అందించవలసింది గా ప్రతి ఒక్కరి కీ ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యర్థాల నిర్వహణ తాలూకు స్తోమత ను వీలైనంత ఎక్కువ స్థాయి కి పరిశ్రమలు తీసుకు పోవాలి అని ఆయన నొక్కిచెప్పారు. అమృత్ పథకం సఫలం కావడం తో నగరాల లో స్వచ్ఛమైన త్రాగునీటి ని సరఫరా చేయడం కోసం అమృత్ 2.0 ను ప్రవేశపెట్టడం జరిగింది అని ఆయన వెల్లడించారు. జలం మరియు మురుగునీటి కి సంబంధించినంత వరకు సాంప్రదాయక నమూనా కంటే ఒక అడుగు ముందుకు వేసి తగిన ప్రణాళికల ను రచించడం ముఖ్యం అని కూడా ప్రధాన మంత్రి చెప్పారు. ఒకసారి ఉపయోగించిన నీటి ని శుద్ధి వరచి కొన్ని నగరాల లో పారిశ్రామిక ఉపయోగం కోసం పంపడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

రెండో అంచె నగరాల లో మరియు మూడో అంచె నగరాల లో అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇంకా ప్లానింగ్ లలో పెట్టుబడి ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఆర్కిటెక్చర్ కావచ్చు, జీరో డిశ్చార్జి మాడల్ కావచ్చు, ఎనర్జీ తాలూకు నెట్ పాజిటివిటీ కావచ్చు, భూమి ని వినియోగించుకోవడం లో దక్షత కావచ్చు, ట్రాంజిట్ కారిడోర్స్ కావచ్చు లేదా సార్వజనిక సేవల లో ఎఐ ని ఉపయోగించడం వంటి ప్రమాణాలు కలిగి ఉండే విధం గా మన భావి నగరాల కోసం కొత్త పారామీటర్స్ ను ఏర్పరచాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఆట స్థలాలు, బాలల కు సైకిల్ నడిపేందుకు ప్రత్యేకమైన మార్గాల వంటి అవసరాల ను తీర్చడం అనేది పట్టణ ప్రాంత ప్రణాళిక రచన లో భాగం కావాలి అని కూడా ఆయన అన్నారు.

"ప్రభుత్వం అమలుపరుస్తున్న విధానాలు మరియు ప్రణాళికలు నగర ప్రాంతాల ప్రజల జీవనాన్ని సరళతరం చేయాలి; అంతే కాకుండా, వారు స్వీయ పురోగతి ని సాధించేందుకు కూడాను అవి సాయపడాలి" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సంవత్సరం బడ్జెటు లో పిఎమ్-ఆవాస్ యోజన కోసం దాదాపు గా 80,000 కోట్ల రూపాయల ను ఖర్చు చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకొన్న సంగతి ని గురించి ఆయన తెలియజేస్తూ, ఒక ఇంటి నిర్మాణం కొనసాగుతున్నప్పుడల్లా సిమెంటు, ఉక్కు, రంగులు మరియు గృహోపకరణాల కు సంబంధించిన పరిశ్రమలు ఉత్తేజాన్ని అందుకొంటాయన్నారు. పట్టణాభివృద్ధి రంగం లో భావికాల పు సాంకేతిక విజ్ఞానం యొక్క పాత్ర అంతకంతకు పెరుగుతూ పోతున్న అంశం గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఈ దిశ లో ఆలోచనల ను చేస్తూ సత్వర కార్యాచరణ కు నడుం బిగించవలసిందిగా స్టార్ట్-అప్స్ కు, పరిశ్రమ కు విజ్ఞప్తి శారు. "అందుబాటు లో ఉన్న అవకాశాల తాలూకు ప్రయోజనాల ను సద్వినియోగ పరచుకోవడం తో పాటు కొత్త అవకాశాల కు ఆస్కారాన్ని కల్పించేటటువంటి వాటిని కూడా పూర్తి గా వినియోగించుకోవాలి. దీర్ఘకాలం పాటు చెక్కుచెదరక నిలచి ఉండేటటువంటి గృహాల ను రూపుదిద్దడం కోసం అనుసరించదగిన సాంకేతిక విజ్ఞానం మొదలుకొని ఏకం గా ఆ తరహా నగరాల ను నిర్మించడం వరకు కొత్త కొత్త పరిష్కార మార్గాల ను మనం కనుగొనవలసి ఉంది" అని చెప్తూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

# హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచాలనే ప్రతిపాదన పట్ల హర్షం

## అయితే 25 శాతం సరిపోదు 50 శాతంకు పెంచాలి-రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):రాష్ట్రంలోని ఎస్సీ/ఎస్టీ/ బీసీ హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను 25 శాతం పెంచాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం పట్ల హర్షం రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య వ్యక్తం చేసారు. ముఖ్య మంత్రి కెసిఆర్ – ఆర్థికమంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ గత 6 సంవత్సరాల కాలంలో పెరిగిన ధరల కనుగుణంగా ఈ మెస్ ఛార్జీలు పెంవుదలలేదన్నారు. గత 6సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు 100 శాతం నుంచి 200 శాతంకు పెరిగాయి. 2017లో ధరలు కిలో కందిపప్పు రూ.60 రూపాయలు ఉంటే నేడు రూ.130 రూపాయలకు పెరిగింది. అలాగే కిలో మంచి నూనె రూ.55 ఉండేది నేడు రూ.170 రూపాయలకు పెరిగింది. గ్యాస్ ధర రూ.400 నుండి రూ.1200 కు పెరిగింది. ఇలా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కావున మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదనలు 25 శాతం సరిపోదు. దీనిని కనీసం 50 శాతంకు పెంచడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ చొరవ తీసుకోని గతంలో పెంచిన మాదిరిగా పెరిగిన ధరల కనుగుణంగా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గతంలో 2017లో మంత్రి వర్గ ఉపసంఘం చేసిన సిఫర్సుల కంటే ముఖ్యమంత్రి ఎక్కువ చేసి పెంచారు. ఇప్పుడు కూడా పెంచాలని కోరారు. హోటల్ లో ఒక పూట భోజనం 80 రూపాయలు ఉంది. కాని హాస్టల్ విద్యార్థులకు పూటకు 10 రూ. లకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఇప్పుడు పెంచిన దానిలో రూ.10 నుంచి రూ.13 కు పెరుగుతుంది. ఇది ఆచరణలో పెద్దగా ఉపయోగపడదు. భావి భారత పౌరులకు, కాబోయే డాక్టర్లకు, ఇంజినీర్లకు, శాస్త్రవేత్తలకు, మంత్రులకు, ముఖ్యమంత్రులకు పూటకు 13రూ. ల నాసిరకం భోజనం పెడితే భావి భారత పౌరులు ఎలా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. ఎదిగే-చదివే వయస్సులో నాసిరకం ఆహారం పెడితే జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు.రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు. కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కూడా ప్రైవేటు సంస్థలకు, వ్యక్తులకు అధికారులు లంచాలు తిని దారదత్తం చేస్తున్నారు. దొరల కార్లు వెళ్లడానికి మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, కోకా పేట్ లో ప్లై ఓవర్లు, స్కై ఓవర్స్ ను వేలకోట్ల రూపాయలతో వెచ్చించి కడుతున్నారు. కానీ చదువుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ లు, డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు కావలసిన విద్యార్థులను బందెల దొడ్డిలో పశువులను తొలినట్లు ఒక్కొక్క రూంలో 20 నుంచి 50 మందిని వుంచుతున్నారు. భవిష్యత్ దెబ్బ తిస్తున్నారు. చదువు దెబ్బ తింటుంది. ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఇదేం న్యాయం? బలహీన వర్గాలను చిన్నచూపు చూస్తారా? అని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఎ./యం.సి.ఎ./పి.జి./డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తం ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం భరించేది. కాని 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు గండి కొట్టి ఊ జారీచేశారు. పెంచిన ఫీజులు కట్టలేక బి.సి విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంజినీరింగ్ లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టే ఆర్థికస్తోమత లేక, అప్పులు పుట్టక వేలాది మంది బి.సి. విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్యమాలు చేస్తుంటే కూడా బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ఊ జారీ చేయడం లేదు. పూర్తి ఫీజులు మంజూరు చేస్తే అధనంగా 150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదు. ఇతర కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బి.సి. విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం కదా! బి.సి. లు చేసిన పాపం ఏమిటి? బి.సి.లలో పుట్టడమే పాపమా! బి.సి.లు పన్నులు కట్టడంలేదా! దేశ సంపద సృష్టించడం లేదా! ఎందుకింత బి.సి.ల పట్ల చిన్న చూపని ధ్వజమెత్తారు.ఈ సమావేశం లో ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, లాల్ కృష్ణ, గొరిగె మల్లేష్, అంజి, కోలా జనార్ధన్, రఘుపతి, సి.రాజేందర్, దివ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మహమూద్ అలీకి బర్త్ డే విషెస్ తెలిపిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, మార్చి 2:రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు, తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ పుట్టినరోజు ఈరోజు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అయోధ్యలో మసీదుకు త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం

అయోధ్య మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అయోధ్య లోని ధనీపూర్ గ్రామంలో మసీదు నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ వారంలో జరుగనున్న అయోధ్య డవలప్మెంట్ అథారిటీ సమావేశంలో ఈ మేరకు ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు ఇండో-ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ ట్రస్టు ప్రతినిధి ఒకరు బుధవారంనాడు తెలిపారు. తొలుత స్థలం వేరేచోట కేటాయించడంలో జరిగిన జాప్యం, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం మరికొంత జాప్యం జరిగిందని చెప్పారు. ధనీపూర్ ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను ఐఐసీఎఫ్ ట్రస్టుకు ఉత్తరప్రదేశ్ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు (యూపీఎస్సీడబ్ల్యూబీ) అప్పగించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో మసీదు నిర్మాణం కోసం ధనిపూర్ గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని సున్నీ వక్ఫ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. 3,500 చదరపు మీటర్లలో మసీదు నిర్మాణ బాధ్యతను ఐఐసీఎఫ్ ట్రస్టుకు వక్ఫ్ బోర్డు అప్పగించింది. మసీదు స్థలంలో నాలుగు అంతస్థుల సూపర్ స్పెషాలిటీ ఛారిటీ హాస్పిటల్, 24,150 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కమ్యూనిటీ కిచెన్, 500 చదరపు మీటర్లలో ఒక మ్యూజియం, 2,300 చదరపు మీటర్లలో ఇండో-ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ను కూడా నిర్మించనున్నారు

# భావితరాలకు జ్ఞానాన్ని అందించేది పుస్తకం

**– బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); :జ్ఞాన సంపదను భద్రపరిచేది, భావితరాలకు జ్ఞానాన్ని అందించేది పుస్తకమనేనని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూగుల్(ని మించిన సమాచారం పుస్తకాల్లో లభ్యమవుతుందని అన్నారు. పుస్తకాలను భావి తరాలకు అందించి, పుస్తక ప్రాముఖ్యతను పెంచడానికి పుస్తక మహోత్సవం తోడ్పడుతుందని అన్నారు. తరతరాల చరిత్రను సంపదను భద్ర పరచి, కీర్తించుకుంటామంటే పుస్తకాల ద్వారానే అని అన్నారు. స్వాతంత్ర పోరాటం నుంచి తెలంగాణ ఏర్పాటుకు ముందు జరిగిన ఉద్యమాల పుస్తకాలను చదివి ముఖ్యమంత్రి కేసీఆర్తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి విజయం సాధించారని అన్నారు.కరీంనగర్ జిల్లా ఖ్యాతిని పెంచిన మహనీయులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక స్థితిని గాడిన పెట్టింది పుస్తక పఠనం తోనే అని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన అనేక మంది గొప్ప గొప్ప సాహితీ వేత్తలు పుస్తక పఠనం ద్వారానే కీర్తి ప్రతిష్టలను పొందారని గుర్తు చేశారు. మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని అన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంను విజయవంతంచేయండి:అఫ్జల్ హసన్




ఖమ్మం, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ప్రభుత్వ మహిళా ఉద్యోగులు విజయవంతం చేయాలని టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్,ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్ సాగర్ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హల్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో అఫ్జల్ హసన్ మాట్లాడుతూ...నిత్యం మహిళలు తమ ఇంటిబాధ్యతను,మరోవైపు ఉద్యోగ విధినిర్వహణ లతో మానసిక ఒత్తిడితో ఉండే మహిళల్లో నూతనోత్తేజం నింపేందుకు టీఎన్జీవో ఆధ్వర్యంలో ఈనెల5వ తారీకు నుండి సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ కల్చరల్ ప్రోగ్రామ్ లలో అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్జీవో యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, రాయకంటి ప్రతాప్ చే టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా 2023 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ జరగనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, అసోసియేట్ ప్రెసిడెంట్ సుంచు వీర నారాయణ, టౌన్ అధ్యక్షులు షేక్.నాగుల్ మీరా, ట్రెజరర్ భాగం పవన్, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి, స్వప్న,జిల్లా మరియు టౌన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ బుద్దా రామ కృష్ణ, ఆర్.ఎన్.ప్రసాద్, ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు

మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు కె.రమేష్ బాబు, ఐ. వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండీ వలి, ట్రెజరర్ జి. పురుషోత్తంరెడ్డి,స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఎస్.ప్రసాదరావు, బి. నగేష్, మున్సిపల్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పి. లోకేష్, విజయ్ కె.శ్రీనివాస్, జి.శ్రీనివాస్, ల్యాండ్ రికార్డ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.లక్ష్మణ్, మురళి మోహన్, ఉమెన్ డేవేలప్మెంట్ మరియు చైల్డ్ వెల్ఫేయిర్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రవి, బి.శివ రామకృష్ణ, ట్రెజరర్ టి.ప్రభావతి, మార్కెట్ కమిటీ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు తాడేపల్లి కిరణ్ కుమార్, ఇ. నరేష్ కుమార్, ట్రెజరర్ ఎండీ. హిమయత్ హుస్సేన్, కోపరేటివ్ ఫోరమ్ అధ్యక్షురాలు కె. శ్రీదేవి, వేటర్నిటీ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎన్. జీవన్ బాబు, డి.వి.సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేయిర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె. రుక్మరావు, ఎన్. నాగేశ్వరరావు, అగ్రికల్చరల్ ఫోరమ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ. చంద్రశేఖర్, ఏ. బంగారయ్య, ఆడిట్ ఫోరమ్ నుంచి జనరల్ సెక్రెటరీ పబ్బరాజు జ్వాల నరసింహారావు, ఏఎన్ ఎమ్స్, పిహెచ్ ఎన్ఎస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు డి. గీత, యం. విజయ, వైద్య విధాన పరిషత్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు పిరంగి శ్రీనివాసరావు, ఎస్. డి.హబీబ్, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు యం. వెంకట్, ని హెచ్. నాగేశ్వరరావు, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు టి.వెంకటేశ్వర్లు, కె.స్వరూప, గ్రంథాలయ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వి.ఎన్.ఎల్.ఎన్.రాజు, ఎండీ.ఇమామ్, కాలేజ్ ఎడ్యుకేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గులాం అఫ్జల్, ఎ. నరేష్, ఫారెస్ట్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె. చంద్రశేఖర్ రావు, కె. అనిల్ కుమార్, ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు జి. విజయ్, కె. రాము, ఇరిగేషన్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. మహమ్మద్ అలీ, జి. నరేష్, పోలీస్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. జానకిరామ్, జె. భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు కె. శ్రీనివాసరావు, వై. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందసంస్థలు సమాజహితంకోసం పనిచేయాలి:ఏఎస్పీ పరితోష్ పంకజ్

**– ఏఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జేడీ ఫౌండేషన్**




ఖమ్మం, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): స్వచ్ఛంద సంస్థలు సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని కోరారు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,ఈ మేరకు భద్రాచలం జేడీ ఫౌండేషన్ బృందం ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2018 నుంచి చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.అలాగే భద్రాచలం పోలీసు సబ్ డివిజన్ తరపున సహకారాలు అందించాలని జేడీ ఫౌండేషన్ బృందం వినతికి ఏఎస్పీ సానుకూలంగా స్పందించారు. అనంతరం జేడీ. ఫౌండేషన్ సభ్యులు ఏఎస్పీకి పూలమొక్కని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ మురళీమోహన్ కుమార్, ఏఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్ని, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, అంబికా సురేష్, బేబీ శర్వాణి పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు






హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జియాగూడ, పురానాపూల్ పరిసరాల్లోని పలు విద్యా సంస్థల్లో పోటాపోటీగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు స్కూళ్లలో సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

### –జియాగూడ కేటీఎస్ స్కూల్లో..

జియాగూడలోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ సైన్స్ ప్రదర్శన ప్రారంభించారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శనలో పాల్గొని శాస్త్ర సాంకేతిక, పర్యావరణం తదితర అంశాలపై పలు నమూనాలు ప్రదర్శించారు.

### ఇంద్రాణి మహావిద్యాలయలో

డోర్బస్తీలోని ఇంద్రాణి మహావిద్యాలయ స్కూల్లో ఏర్పాటు చేసిన ఐ ఎం. ఎస్. మేధా మంథన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ మేళ- 2023ను స్థానిక జియాగూడ బీజేపీ కార్పొరేటర్ బోహిని దర్శన్, తెలంగాణ రికగ్నైజ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అసిఫ్ నగర్ మండల అధ్యక్షుడు బి. గాలయ్యా, తెలుగుదేశం పార్టీ జియాగూడ అధ్యక్షుడు కె.నర్సింగ్గారావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మిథిలేష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్ట్స్, సైన్స్ అంశాలలో పలు నమూనాలను ప్రదర్శించడంతో పాటు సాంఘిక జానపద, పౌరాణిక అంశాలలో వేషాలు ధరించి నాటికలు ప్రదర్శించి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నారు.

### రహీంపురా క్రిష్ణవేణి ట్యాలెంట్ స్కూల్లో

పురానాపూల్ (రహీంపురా) కేటీఎస్ స్కూల్లో విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠ్యాంశాలనే ప్రాక్టికల్ నమూనాలుగా రూపొందించి ప్రదర్శించడం విశేషం. ఈ ప్రదర్శనను స్కూల్ ప్రిన్సిపల్ బెన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనలను తిలకించేందుకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు క్యూలు కట్టడంతో పాఠశాలల్లో సందడి వాతావరణం కనిపించింది.

# ఆందోళన కలిగిస్తున్న అడెనోవైరస్..

## 24గంటల్లో ఏడుగురు చిన్నారులు మృతి..!

పాట్నా మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);గత కొన్ని రోజులుగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అడినోవైరస్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. వైరస్ కారణంగా రెండేండ్ల లోపు చిన్నారులు ఆసుపత్రిపాలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కాగా, గత 24 గంటల్లో అడినోవైరస్ కారణంగా ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.గత 24 గంటల్లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ కారణంగా ఏడుగురు చిన్నారులు మరణించినట్లు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12 అడెనోవైరస్ మరణాలు నమోదయ్యాయని, వారిలో ఎనిమిది మందికి పలు సమస్యలు ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపింది. 'గత 24 గంటల్లో వైరస్ కారణంగా ఏడుగురు చిన్నారులు మృతి చెందారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐదుగురు, బంకురా సమ్మిలాని మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో (ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ వైరస్ కారణంగా 12 మంది మరణించారు. వారిలో ఎనిమిది మందికి పలు సమస్యలు ఉన్నట్లు గుర్తించాం. వైరస్ లక్షణాలతో ఉన్న వారి నమూనాలను పరీక్షల కోసం పంపాం. వారి ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది' అని ప్రభుత్వం వెల్లడించింది.కాగా, రాష్ట్రంలో గత నెలలో 5,213 ఏఆర్ఐ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు సర్వసాధారణమని.. జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని చెప్పారు. పరిస్థితి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 121 ఆసుపత్రుల్లో 600 మంది పిల్లల వైద్యులతో పాటు 5,000 పడకలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు.

ఇదిలాఉండగా.. రాష్ట్రంలో అడెనో వైరస్ పరిస్థితిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో చర్చించి.. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వైద్య సిబ్బంది, ఇతర ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర హెల్ప్‌లైన్ 1800-313444-222 నెంబర్లను ప్రకటించారు.

అడెనో వైరస్ సోకితే కనిపించే లక్షణాలివే..

అడెనోవైరస్ సోకడం వల్ల తేలికపాటి జలుబు లేదా ఫ్లూ, జ్వరం, గొంతు నొప్పి, తీవ్రమైన ఉపిరితిత్తుల సమస్య, న్యుమోనియా, కండ్లకలక, కడుపులో మంట, తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. తేలికపాటి నుంచి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుందని చెప్పారు. బలహీనమైన రోగనిరోధక శక్తి, శ్వాసకోశ లేదా గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వ్యక్తులు అడెనోవైరస్ వల్ల తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వివరించారు. అన్ని వయసుల వారిని ఈ వైరస్ ప్రభావితం చేస్తుందన్నారు. రోగులు దగ్గడం, తుమ్మడం, తాకడం వల్ల, మలమూత్రాల ద్వారా కూడా ఇది వ్యాప్తి చెందుతుందని వెల్లడించారు.ఈ వైరస్ 0-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సంక్రమణకు ఎక్కువగా గురవుతారని.. ఈ కేసులను ఇంట్లోనే చికిత్స చేయవచ్చని వైద్యులు తెలిపారు. పిల్లల్లో, అడెనోవైరస్ సాధారణంగా శ్వాసకోశ, ప్రేగులలో ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని పేర్కొంటున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

అడెనోవైరస్ సోకిన వారికి నిర్దిష్ట చికిత్సా విధానం లేదని వైద్య నిపుణులు తెలిపారు. అలాగే ఆమోదించిన యాంటీవైరల్ మందులు కూడా లేవని చెప్పారు. నొప్పి నివారణ మాత్రల ద్వారా తేలికపాటి లక్షణాలు తగ్గుతాయని అన్నారు. వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించడమే ఉత్తమ మార్గమని వెల్లడించారు. ఎల్లప్పుడూ సబ్బుతో చేతులు కడుక్కోవాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

# ధర్నా చేస్తే రూ.20వేలు ఫైన్, హింసకు పాల్పడితే అడ్మిషన్ రద్దు..!

## -జేఎన్‌యూ కీలక నిర్ణయం..

న్యూ ఢిల్లీ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); దేశ రాజధాని ఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై యూనివర్సిటీలో అనధికారిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షను అమలు చేయనుంది. వర్సిటీ ప్రాంగణంలో ధర్నాలు చేసే విద్యార్థులపై రూ. 20 వేల నుంచి రూ. 30 వేల జరిమానా విధించనుంది. అదేవిధంగా హింసకు పాల్పడితే అడ్మిషన్ రద్దు చేయాలని విశ్వవిద్యాలయం నిర్ణయించింది.ఈ మేరకు 10 పేజీల 'విద్యార్థుల క్రమశిక్షణ- ప్రవర్తన నియమావళి'ని జేఎన్‌యూ విడుదల చేసింది. ఇందులో ధర్నాలు, ఫోర్జరీ వంటి వివిధ రకాల చర్యలకు శిక్షలు, విచారణ ప్రక్రియలను నిర్దేశించింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 3 నుంచి అమల్లోకి వచ్చాయి. గుజరాత్ అల్లర్ల విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శనపై విశ్వవిద్యాలయంలో ఇటీవల గొడవలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని జేఎన్‌యూ ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయించింది.తాజా నిబంధనలు విశ్వవిద్యాలయంలోని అందరికీ వర్తిస్తాయని నోటీసుల్లో పేర్కొంది. జేఎన్‌యూ ప్రాంగణంలో జూదం ఆడటం, హాస్టల్ గదులను అనధికారికంగా ఆక్రమించడం, దుర్వినియోగం, అవమానకరమైన పదజాలం, ఫోర్జరీ వంటి 17 నేరాలకు విధించే శిక్షలను ఇందులో పొందుపరిచింది. ఫిర్యాదుల కాపీని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పంపుతామని నిబంధనలలో పేర్కొన్నారు

# మున్నూరు కాపు గ్రామ పటేల్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): వేములవాడలోని మున్నూరు కాపు గ్రామ పటేల్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.

దీనికి ముఖ్యఅతిథిలుగా మున్నూరు కాపు జర్నలిస్టు మిత్రులు సీనియర్ జర్నలిస్టు టీవీ9 బుజ్జన్న, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర బాధ్యులు కొప్పుల బుచ్చి రాములు పటేల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు చాలా వెనుకబడి పేదరికంలో మగ్గుతున్నారని, అలాంటి వారిని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్నూరుకాపు రాజ్యాధికారం దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గుర్రం మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు బండి అంజయ్య, సంఘ అధ్యక్షులు వ్యలిచాల మల్లేశం, ఉపాధ్యక్షులు బాలు, సార శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చందనాల శ్రీనివాస్, అసుల నరసయ్య, కోశాధికారి గోలి తిరుపతి, సలహాదారులు సాయిని అంజయ్య, బిక్షపతి, నారాయణ, మధు, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మోడీ పువ్వు గుర్తు పార్టీ పేదోళ్ల కడుపుకొట్టి.. పెద్దోళ్లకు దోచి పెడుతుంది : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్, మార్చి 2: బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలపై బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, మేయర్ నీతూ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ పువ్వు గుర్తు పార్టీ పేదోళ్ల కడుపుకొట్టి పెద్దోళ్లకు దోచి పెడుతుంది.

కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు డబ్బులు ఇస్తుంటే.. అన్ని రకాల ధరలు పెంచి ప్రతి ఇంటి నుంచి నెలకు 4వేల రూపాయలు మోడీ ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు. బీజేపీ మోడీ పాలనలో పేదల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. దరిద్రపు బిజెపి పాలన వల్ల మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఆడబిడ్డల ఉసురు పోసుకుంటున్న మోదీ ప్రభుత్వాన్ని విసిరి పారేయాలి అన్నారు.

2011లో కాంగ్రెస్ హయాంలో ఒక్కసారి 50 రూపాలు పెంచితే అప్పటి బీజేపీ నాయకురాలు, ఇప్పటి కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అరిచి గగ్గోలు పెట్టినారు.. ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈరోజు మీరున్న మోడి ప్రభుత్వం 13 సార్లు 750 రూపాలు పెంచింది.. ప్రజలకు ఎం సమాధానం చెప్తారు అన్నారు. పెంచిన ధరలు తగ్గించాలని పేదింటి మహిళల తరుపున కేంద్రాన్ని స్మృతి ఇరానీ డిమాండ్ చేయాలి అన్నారు. సిలిండర్ నిరు పేదల నిత్యావసర వస్తువు.. కుటుంబాలపై గ్యాస్ ధర చాలా ప్రభావం చూపుతుందన్నారు. 35 వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తే గ్యాస్ ధర 450 కే వస్తది.. కానీ మోది ప్రభుత్వం సబ్సిడీ ఎత్తేసింది.

పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటం వల్ల నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రధాని మోడీ తన గుజరాత్ దోస్తులకు 10 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేశారు.

మోదీ దోస్తు అదాని ఒక్కడికి మాఫీ చేసినన్ని డబ్బులు సబ్సిడీగా ఇచ్చినా దేశంలో సిలిండర్ 450కే వస్తుందన్నారు. మోదీ అవినీతిని ప్రశ్నిస్తున్నవారిపై సీబీఐ, ఈడి దాడులు చేస్తున్నారు. కేసీఆర్ ధైర్యంగా ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ నేతలను వేదింపులకు గురిచేస్తున్నారు. కేసీఆర్ బిడ్డా కవితను ఇబ్బంది పెడుతున్నారు.. నిజామాబాద్ అక్కా చెల్లెళ్ళు బీజేపీకి బుద్ధి చెప్తారు అన్నారు. పేదలను అన్ని విధాలా వేదిస్తున్న బీజేపీని, ఆ పార్టీ నాయకుల్ని ఎక్కడికక్కడ నిలదీయాలి, బుద్ధి చెప్పాలి అన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు సత్వర న్యాయం : కలెక్టర్

జోగులాంబ గద్వాల మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : జిల్లాలోని గట్టు ఎత్తిపోతల కాలువల కింద భూములు కోల్పోయిన రైతులకుసత్వరం న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. గురువారం కేటీ దొడ్డి మండలంలోని మల్లాపురం తండా గ్రామ పంచాయతీ కార్యాలయం లో గట్టు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూములు కోల్పోయిన రైతుల అవార్డు విచారణ నిమిత్తం కలెక్టర్ గ్రామంలో పర్యటించి రికార్డులను పరిశీలించారు

.కాలువల కింద భూములు కోల్పోయిన రైతులతో ఆమె మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. భూములు అప్పగించిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. గట్టు రిజర్వాయర్పనులను పరిశీలించి ఇసుక అనుమతి భూసేకరణ సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ కట్ట ను పరిశీలించి ఇసుక, నల్లమట్టి కొరత లేకుండా భూసేకరణ సమస్య లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఆమె మల్లాపురం తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ హైస్కూల్‌ను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో రాములు, ఇరిగేషన్ అధికారి రహీముద్దిన్, తహసీల్దార్ సుందర్ రాజు, సర్పంచ్ శంకరమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

## -దారుస్సలాంలో బెలూన్లు ఎగురవేసిన ఎమ్మెల్యే పాషా ఖాద్రీ..ఎమ్మెల్సీలు రహ్మత్ బేగ్, రియాజుల్ హసన్




రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): ఏఐ ఎంఐఎం పార్టీ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు యాఖుత్ పుర ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి, ఎమ్మెల్సీలు రియాజుల్ హసన్ ఇఫ్ఫాయిందీ, మీర్జా రహ్మత్ బేగ్, మెంబర్షిప్ ఇంఛార్జి హాఖ్ నజీర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మిలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. పార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శించే ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా అభినందించారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ ముబీన్, ఈది బజార్ ఎంఐఎం అధ్యక్షుడు ఘాలేబ్, బాబే, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానం

కార్ల్ కౌట్స్కీ ప్రసిద్ధ గ్రంథం

వ్యవసాయక సమస్య

(మొదటి భాగం)




అధ్యక్షత : విశాఖ వర్మ

ఆవిష్కరణ : కల్లూరి క్రిష్ణయ్య, గుంటూరు

సి.ఎఫ్.ఐ.ఆర్. రిపోర్ట్ : బి. రామానాయుడు

గ్రంథ అనువాదం గురించి : కంఠమనేని రాజగోపాల్

పుస్తక పరిచయం : వి. జగన్నాధస్వామి, ఎస్.ఎ. విద్యాసాగర్

తేది : 05-03-2023 ఆదివారం

సమయం : 10 am to 1 pm

వేదిక : విశాఖ బిల్డర్స్ అసోసియేషన్ హాలు హోటల్ టైకూన్ పైన, వి.ఐ.పి. రోడ్, విశాఖపట్నం

CEIR

CENTRE FOR INDEPENDENT RESEARCHERS


# భక్తుల సౌకర్యం కోసమే ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ : టీటీడీ ఈవో

తిరుమల, మార్చి 2: శ్రీవారి దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు మరింత పారదర్శకంగా, వేగంగా సేవలందించేందుకు తిరు మలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నా లజీని అమలు చేస్తున్నామని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. తిరు మలలోని గదులు కేటాయించే కేంద్రా లు, ఉప విచారణ కార్యాలయాలను ఈవో గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుమ లలో దళారీ వ్యవస్థను పూర్తిగా తగ్గించేందుకు, టీటీడీ అందిస్తున్న సౌకర్యాలు సామాన్య భక్తులకు పూర్తిస్థాయిలో చేరేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ఎంతగానో పయోగపడుతుందని చెప్పారు. తిరుమలలో సర్వదర్శనం లడ్డూప్రసా దం, గదుల కేటాయింపు, రీఫండ్ చెల్లింపు అంశాల్లో ఈ పరిజ్ఞానం ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు తెలిపారు. తద్వారా గదులను రొటేషన్ చేసే పద్ధతిని పూర్తి స్థాయిలో అరికట్టవచ్చన్నారు.

గదుల కొరకు పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు త్వరితగతిన రూములు దొరుకుతున్నాయని తెలిపారు. రెండవ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్ళే భక్తులకు కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానంతో రూ.50కే ఉచిత లడ్డు టోకెన్లు ఇవ్వడం జరుగుతోందని అన్నారు. ఈ పరిజ్ఞానం ద్వారా లడ్డు ప్రసాదాలలో దళారి వ్యవస్థను కట్టడి చేయవచ్చని వివరించారు. అంతకుముందు ఈవో ఏఆర్పీ, సీఆర్వో, ఎంబీసీ 34 గదుల కేటాయింపు కేంద్రాలు, ఏఎంసీ, ఎస్ఎంసీ, టీబీసీ ఉప విచారణ కార్యాలయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈవో వెంట డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, భాస్కర్, ఏఈవో వెంకటేశ్వర్లు నాయుడు, ఓఎస్డీ రామకృష్ణ, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి- ఎంపిపి ఈదురు రాజేశ్వరి.

మహబూబాబాద్, మార్చి 2:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే మండలం, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.

రాబోయేది వేసవికాలం దృష్ట్యా సర్పంచులు, ఆర్డబ్ల్యూ శాఖ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ నీరు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు సరియైన రీతిలో వచ్చేటట్లు చూసుకోవాలని , నీటి కొరత



ఉంటే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి హైరింగ్ పర్మిషన్కు ప్రయత్నిస్తామని తెలిపారు.

గత సంవత్సరంలో మంజూరు అయిన మనబడి మన ఊరు పనులు టాయిలెట్స్,ప్రహరీ గోడలు, డైనింగ్ హాల్ పనులు వెంటనే ప్రారంభించి మిగులు పనులు పూర్తి చేసి విద్యార్థులకు అంకితం చేయాలని కోరారు. పూర్తి అయిన పనులను ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి బిల్లులు ఇప్పించాలని అన్నారు.

వ్యవసాయ రైతులకు గ్రామాలలో కరెంటు కొలతలు లేకుండా నాణ్యమైన కరెంటు క్రమం తప్పకుండా ఇవ్వాలని విద్యుత్ అధికారులను కోరారు.

కరెంట్ శాఖ వారు గ్రామాలలో ఎస్సీ ఎస్టీ తండాలలో మీటర్లు లేని ఇండ్లకు అవగాహన కల్పించాలని కోరారు. కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని విజిలెన్స్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు.

మంత్రి సహకారంతో 20 గ్రామపంచాయతీలలో సిసి రోడ్ సైడ్ కాలువలు, మెటల్ రోడ్స్ మంజూరు అయినవి త్వరగా మార్చి 15వ తారీకు లోపు పనులు చేసి రికార్డు చేయించాలని సర్పంచులు ,ఎంపీటీసీలను కోరారు. ఈ సమావేశం ద్వారా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

ఈ ఎండాకాలం దృష్ట్యా ఈజీఎస్ పనులు గ్రామాలలో వేగవంతం చేయించాలని, దీని ద్వారా మన గ్రామాలలో 60 శాతం లేబర్ 40 శాతం మెటీరియల్ పేమెంట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో బాగా నడుస్తుందని కార్యక్రమం విజయవంతం అవుతున్నాయని అందుకు వైద్యాధికారులను అభినందించారు .

మహిళా పేదరిక నిర్మూలన ద్వారా సెర్ప్ డిఆర్డిఏ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నారని తెలుపుతూ త్వరలో రెండో విడత శిక్షణకు మహిళల జాబితాను సిద్ధం చేయాలని, మహిళలు చాలా ఉత్సాహంగా నేర్చుకుంటున్నారని తెలుపారు.

గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాలకు కొత్త గ్రామపంచాయతీ భవనాలు మంజూరి ఐటిడిఎ ద్వారా ఈజీఎస్ ద్వారా మంజూరు త్వరలో వస్తాయని తెలుపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బొమ్మెరబోయిన కల్పన, ఎంపిటిసి సభ్యులు ఎదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్, ఎర్ర సభితా, ఈరెంటి అనురాధ, బానోత్ విజయ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ. ముజీబ్,మండల స్పెషల్ ఆఫీసర్ ఎండి. ఖుర్షీడ్, ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మార్వో రమేష్ బాబు, అచ్చులు సర్పంచులు రావుల శ్రీనివాస్ రెడ్డి చింతల భాస్కర్, రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు

## - అధికారులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆదేశం

హైదరాబాద్ మార్చ్ 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రిఎర్రబెల్లి దయాకర్రావుఆదేశించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథకార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, నీటి సరఫరాకు ఆటంకాలు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.అన్ని రిజర్వాయర్లు నిండి ఉండేలా జాగ్రత్త పడాలని,ఎండా కాలంలో కూడా నిర్దేశిత నీటిని ప్రజలకు నాణ్యంగా అందించాలన్నారు. కరెంటు సమస్యలు వచ్చినా, నీటి సరఫరా ఆగవద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు.పంపుల మెయింటనెన్స్ సరిగా చేయాలని, పైప్ లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఫిల్టర్ బెడ్లు, ట్యాంకుల క్లీనింగ్ చేయాలని మంత్రి ఆదేశించారు.అన్ని స్కూల్స్, అంగన్ వాడీలు, ప్రభుత్వ కార్యాలయాలకు మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఈఎన్సీ, సీఈలు,ఎస్ఈ లు, ఈఈ లు, పాల్గొన్నారు.

# అన్ని వర్గాల యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా-డాక్టర్ గోలి మోహన్



రాజన్న సిరిసిల్ల, మార్చి 2: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామంలో మున్నూరు కాపు కులస్తులు డాక్టర్ గోలి మోహన్ ను గురువారం సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో మున్నూరుకాపు యువతీ, యువకులు చదువుకొని, ఉద్యోగాలు రాక

ఊర్లోనే ఉంటున్నారని తెలిపారు. అలాంటి వారికి ఏదైనా ఒక మార్గం చూపించాలని గోలి మోహన్ ను కోరారు. అనంతరం డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ మున్నూరు కాపు అంటే పదిమందిని కాపాడుకునే కులమని, అలాగే దేశానికి అన్నం పెట్టే రైతు ఈ కులం నుంచే పుట్టాడని తెలిపారు. అలాంటి రైతు కొడుకులు రైతు బిడ్డలకు ఆర్థిక స్తోమత లేక వెనుకబడదానికి కారణం చదువుకోకపోవడమేనని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలోని అన్ని వర్గాల యువతీ, యువకులకు ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక ఎదుగుదల వైపు నడిపిస్తానని పేర్కొన్నారు. రైతు కొడుకుగా పుట్టి ప్రపంచ దేశాలు తిరుగుతున్నానని, ఒక రైతు బాధ తెలుసుకొని ఒక నూతన వ్యవసాయ విధానాన్ని రూపొందించాలనే ఆలోచనతో ఉన్నానని గోలి మోహన్ అన్నారు.

రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క రైతుకు అండగా ఉంటానని, రైతును రాజు చేయడం అంటే వాడుకోవడం కాదని రైతును రాజు చేయడం అంటే ఆర్థికంగా ఎదిగించడం అని కొనియాడారు. ప్రతి ఒక్క రైతు సొంతంగా పండించిన పంటను ఎక్స్పోర్ట్ ద్వారా ఎక్కడైనా అమ్ముకొని ఆర్థికంగా లాభం పొందడానికి దారి చూపుతానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క మున్నూరు కాపు కులస్తులను అన్ని విధాల సహాయం, సహకార అందిస్తానని హామి ఇచ్చారు. తదనంతరం డాక్టర్ గోలి మోహన్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కులసంఘం ఆధ్వర్యంలో డాక్టర్ గోలి మోహన్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# రైతుల ఆదాయం పెంచేందుకు సీఎం కేసీఆర్ కృషి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మార్చి 2: తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆదాయం, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పెబ్బేరు రహదారిలో సింజెంటా కంపెనీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను మంత్రి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

భవిష్యత్ లో ప్రపంచానికి భారతదేశం ఆహారం పెట్టే స్థాయికి ఎదుగుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నానని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్(ఇఎ నిఇతీ) సహకారంతో వనపర్తిలో మహిళా వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా వనపర్తి లో ప్రారంభించిన వేసైడ్ మార్కెట్ వల్ల రైతులకు ఎంతో ఉపయోగమని అన్నారు.

వినియోగదారుల సౌకర్యం కోసం టాయిలెట్లు, ఆయాలు, ఆటస్థలాలు, లాన్, పార్కింగ్ ఈ మార్కెట్‌లో సింజెంటా కంపెనీ రూ. 3.40 కోట్లతో నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తిలో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణం కోసం సింజెంటా కంపెనీ సహకారం అందించాలని కోరారు.ప్రపంచంలో నాణ్యమైన కూరగాయల విత్తనాలను అందించే కంపెనీల్లో సింజెంటా ప్రముఖమైనదని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింజెంటా గ్లోబల్ సీఈవో మిస్టర్ హెరిక్, భారతదేశ ప్రతినిధులు సుశీల్, ఫణీంద్ర పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం 10న ఢిల్లీలో నిరశన దీక్ష - ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్, మార్చి 2:మహిళా రిజర్వేషన్ సాధన కోసం ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గురువారం నాడు తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..2014, 2019 ఎన్నికల మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ పై బిజెపి చేర్చిందని, ఆ హామీని ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా కేవలం మూడు పార్లమెంటు సమావేశాలు మాత్రమే ఉన్నాయని, కాబట్టి మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని అన్నారు.

తెలంగాణ జాగృతి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ భావజాల వ్యాప్తి పెంపొందించాలి అన్న లక్ష్యంతో పని చేసి, నేడు దేశవ్యాప్తంగా కూడా అదే పని చేయాలన్న ఉద్దేశంతో భారత్ జాగృతిగా రూపాంతరం చెందిందని గుర్తుచేశారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించాలంటూ భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జంతర్మంతర్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేయాలనే నిర్ణయించామని వెల్లడించారు. మహిళలు రాజకీయ రంగంలో ముందు ఉండాలంటే రిజర్వేషన్ తోనే సాధ్యమవుతుందని భారత్ జాగృతి విశ్వసిస్తుందని తెలిపారు. మార్చి 8 న హోళీ పండుగ ఉన్నందును మార్చి 10 న ఢిల్లీలో దీక్ష చేస్తున్నామని, మార్చి 13 నుంచి ప్రారంభమయ్యే రెండో విడత బడ్జెట్ సమావేశాల్లోనే మహిళ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు.

20 ఏళ్ల క్రితం మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన దేశాలు 2026 నాటికి లింగ సమానత్వ లక్ష్యాలను చేరుకుంటాయని తెలిపారు. కానీ రిజర్వేషన్ కల్పించని భారత్ వంటి దేశాలు ఆ లక్ష్యాన్ని చేసుకోవాలంటే 2063 వరకు వేచి చూడాల్సిన పరిస్థితి అని చెప్పారు. ఇందులో రాజకీయమేమీ లేదని, నగం జనాభాను ఇంట్లో కూర్చోబెట్టి దేశాన్ని సూపర్ పవర్, విశ్వగురువు గా చేయలేరని విమర్శించారు. నిరాహార దీక్షకు అన్ని మహిళా సంఘాల ప్రతినిధులను, రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించామని తెలిపారు. రాజకీయ రంగంలో మహిళలు ముందడుగు వేయాలంటే భారత్ లాంటి దేశాల్లో రిజర్వేషన్ ఉంటేనే సాధ్యమవుతుందన్నారు కవిత అన్నారు.

గత పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం కనీసం జనగణన కూడా చేయలేదన్న ఎమ్మెల్సీ కవిత.. జనగణనతో పాటు, ఓబీసీ జనగణన సైతం చేయాలని డిమాండ్ చేశారు. 2010 లో మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో పాస్ అయినప్పుడు కొన్ని పార్టీలు ఉపకోటా ఉండాలని డిమాండ్ చేశాయని, ప్రతి ఒక్కరికి వారి జనాభా ప్రకారం రాజ్యాంగబద్ధంగా ఉపకోటా ఉండాలి అన్నది తమ కోరిక అని అన్నారు ఎమ్మెల్సీ కవిత. పోలీసుల అనుమతి ప్రకారం మార్చి 10 న ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు పెద్ద ఎత్తున మహిళలతో కలిసి జంతర్ మంతర్ లో దీక్ష చేస్తామని తెలిపారు.

1992 లో 72 వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని, 1993 లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ప్రస్తుతం 21 రాష్ట్రాలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాయన్న ఎమ్మెల్సీ కవిత, బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్ లో మాత్రం ఇప్పటికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేసేందుకు గాను పార్లమెంటులో బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని సీఎం కేసీఆర్ గతంలోనే ప్రకటించడంతో పాటు, మహిళా రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రత్యామ్నాయాలు కూడా సూచించారని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. పార్లమెంట్ ఎంపీల సంఖ్యను 33 శాతం పెంచి మహిళలకు కేటాయించాలని గతంలో సీఎం కేసీఆర్ సూచించారని తెలిపారు. 1952 లో మొదటి లోక్ సభలో 24 మహిళా ఎంపీలు ఉండగా, ప్రస్తుతం 78 మహిళా ఎంపీలు ఉన్నారన్న ఎమ్మెల్సీ కవిత, 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళల ప్రాతినిధ్యం అనుకున్నంతగా లేదన్నారు. 10 న జంతర్ మంతర్ లో నిర్వహించే ధర్నాకు అన్ని రాష్ట్రాల నుండి వివిధ మహిళా సంఘాల నేతలు, రాజకీయ నేతలు పాల్గొననున్నారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

మూడు నల్ల రైతు చట్టాలను పార్లమెంటులో ఆమోదించగలిగిన బీజేపీ ప్రభుత్వం, మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు ఆమోదించలేదని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నేతల మీద కేంద్ర విచారణ సంస్థలతో విచారణ చేయిస్తున్న బీజేపీ ప్రభుత్వం, అదానీ కుంభకోణంపై ఎందుకు విచారణకు ఆదశించలేదని, అదానీ కుంభకోణం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే గ్యాస్ సిలిండర్ల ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచిందా అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు ఆదేశాలతోనే అదానీపై విచారణ మొదలైందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఎన్నికల సంఘంపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నికల సంఘం బీజేపీ, మోదీ కబంధ హస్తాల నుండి బయటపడిందన్నారు. గతంలో జరిగిన సంఘటనలు చూస్తే, ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నయన్నారు ఎమ్మెల్సీ కవిత. తెలంగాణలో మహిళల రక్షణపై బీఆర్ఎస్ ప్రభుత్వం రాజీపడదన్న ఎమ్మెల్సీ కవిత నిందితులు ఎలాంటి వారైనా కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి , జాగృతి ఉపాధ్యక్షులు మేడే రాజీవ్ సాగర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.1992లో 72వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని, 1993లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

ప్రస్తుతం 21 రాష్ట్రాలు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాయన్న ఎమ్మెల్సీ కవిత, బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్ లో మాత్రం ఇప్పటికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేసేందుకు గాను పార్లమెంటులో బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని సీఎం కేసీఆర్ గతంలోనే ప్రకటించడంతో పాటు, మహిళా రిజర్వేషన్ అమలు చేసేందుకు ప్రత్యామ్నాయాలు కూడా సూచించారని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. పార్లమెంట్ ఎంపీల సంఖ్యను 33 శాతం పెంచి మహిళలకు కేటాయించాలని గతంలో సీఎం కేసీఆర్ సూచించారని తెలిపారు. 1952లో మొదటి లోక్ సభలో 24 మహిళా ఎంపీలు ఉండగా, ప్రస్తుతం 78 మహిళా ఎంపీలు ఉన్నారన్న ఎమ్మెల్సీ కవిత, 75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళల ప్రాతినిధ్యం అనుకున్నంతగా లేదన్నారు. 10న జంతర్ మంతర్ లో నిర్వహించే ధర్నాకు అన్ని రాష్ట్రాల నుండి వివిధ మహిళా సంఘాల నేతలు, రాజకీయ నేతలు పాల్గొననున్నారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

మూడు నల్ల రైతు చట్టాలను పార్లమెంటులో ఆమోదించగలిగిన బీజేపీ ప్రభుత్వం, మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు ఆమోదించలేదని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల నేతల మీద కేంద్ర విచారణ సంస్థలతో విచారణ చేయిస్తున్న బీజేపీ ప్రభుత్వం, అదానీ కుంభకోణంపై ఎందుకు విచారణకు ఆదశించలేదని, అదానీ కుంభకోణం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే గ్యాస్ సిలిండర్ల ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచిందా అని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు ఆదేశాలతోనే అదానీపై విచారణ మొదలైందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

ఎన్నికల సంఘంపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నికల సంఘం బీజేపీ, మోదీ కబంధ హస్తాల నుండి బయటపడిందన్నారు. గతంలో జరిగిన సంఘటనలు చూస్తే, ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నయన్నారు ఎమ్మెల్సీ కవిత. తెలంగాణలో మహిళల రక్షణపై బీఆర్ఎస్ ప్రభుత్వం రాజీపడదన్న ఎమ్మెల్సీ కవిత నిందితులు ఎలాంటి వారైనా కఠినంగా శిక్షిస్తామన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్




మహబూబ్‌నగర్,మార్చి 2:పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం మంత్రి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి నల్లదుస్తులు ధరించి కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బీజేపీకి హటావో దేశ్ కి బచావో అంటూ నినాదాలు చేశారు. మహిళలతో కలిసి ధర్నా లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింలు, ముడా చైర్మన్ వెంకన్న ముదిరాజ్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు శంతన్న యాదవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రెహమాన్ పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# భారత్ మీద ఐక్యరాజ్యసమితి లో కైలాస ప్రతినిధుల ఫిర్యాదు

న్యూఢిల్లీ, మార్చి 2:అసలు ఉందో లేదో కూడా అర్థంకానట్లుగా ఉండే కైలాస దేశానికి సంబంధించిన ప్రతినిధులమంటూ ఇద్దరు ఐక్యరాజ్య సమితి కమిటీ నిర్వహించిన బహిరంగ చర్చా వేదికలో భారత్ మీద వ్యక్తం చేసిన వ్యాఖ్యలపై యూఎన్ రియాక్టు అయింది. వివాదాస్పద అధ్యాత్మిక గురువు..అత్యాచారం..కిడ్నాప్ లాంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానంద భారత్ నుంచి తప్పించుకొని వెళ్లిపోవటం తెలిసిందే. ఈక్వెడార్ తీరానికి దగ్గర్లో ఒక ద్వీపాన్ని కైలాస దేశంగా ప్రకటించుకొని.. తనకు తాను రెండు బిలియన్ల హిందువులకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా చెప్పుకోవటం ఒక ఎత్తు అయితే.. తాజాగా భారత్ పై ఆయన తన ప్రతినిదులుగా చెప్పుకుంటున్నవారిపై చేయించిన ఆరోపణలు సంచలనంగా మారాయి.

మరి.. దీనిపై ఐక్య రాజ్య సమితి రియాక్షన్ ఏమిటి? అసలు ఐక్యరాజ్య సమితి నిర్వహించే సమావేశంలో వారు ఎలా మాట్లాడారు? వారికి అనుమతులు ఎలా వచ్చాయి? కైలాస దేశానికి ఐక్యరాజ్యసమితి అధికారిక గుర్తింపు ఇచ్చిందా? అసలీ దేశం ఉందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సమాధానాలు వెతికితే.. మొదటగా ఐక్యరాజ్య సమితిలో కైలాస దేశానికి గుర్తింపు లేదు. అయితే.. ఐక్యరాజ్యసమితి నిర్వహించే బహిరంగ చర్చకు ఎవరైనా హాజరు కావొచ్చు.సరిగ్గా ఇదే పాయింట్ ను పట్టుకున్న కైలాస దేశ ప్రతినిధులు.. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన సభకు వచ్చి.. భారత్ కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన యూఎన్.. తాము కైలాస దేశ ప్రతినిధుల వ్యాఖ్యల్ని పరిగణలోకి తీసుకోవటం లేదని స్పష్టం చేశారు. కొన్ని అంశాలపై ఐక్యరాజ్యసమితి బహిరంగ చర్చా వేదికలను ఏర్పాటు చేస్తుంది. అలాంటి చర్చా కార్యక్రమాన్ని తమ ఎజెండాను అమలు చేసేందుకు వీలుగా కైలాస దేశ ప్రతినిధులు వాడుకున్నారని చెప్పాలి. సో.. కైలాస దేశ అధినేత హోదాలో నిత్యానంద కాస్తంత రచ్చ చేయటం.. వార్తల్లో నలగటం తప్పించి మరెలాంటి ప్రయోజనం ఉండదనే చెప్పాలి.

# పత్తి మిల్లులో భారీ అగ్నిప్రమాదం.. రూ.40 లక్షల ఆస్తి నష్టం

అమరావతి, మార్చి 2: ఊట్కూర్ మండల కేంద్రం శివారులో విజయ కాటన్ మిల్లులో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రూ .40 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తాసిల్దార్ తిరుపతి విలేకరులకు తెలిపారు. విజయ కాటన్ మిల్లులో మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో అందులో పనులు చేస్తున్న కార్మికులు కూలీలు బయటకు పరుగులు తీశారు. మంటలు ఎగిసిపడుతూ విపరీతమైన పొగ వ్యాపించడంతో నిర్వాహకులు నారాయణపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన తరలివచ్చి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం వచ్చినట్లు తెలిపారు. మంటలు అదుపు చేసేందుకు రైతులు యువకులు అగ్నిమాపక సిబ్బందికి సహాయం అందజేశారు. మంటలు ఆర్పేందుకు చాలా సమయం పట్టింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయిన భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదం జరగడంతో మంటలు భారీ ఎత్తున ఎగిసి పడటం దట్టమైన పొగలు వ్యాపించడంతో నారాయణపేట -మక్తల్ వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. పత్తి మిల్లులో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆర్ డీ ఓ రామచందర్, డిఎస్పి సత్యనారాయణ, తాహసిల్దార్ తిరుపతి, సిఐ సీతయ్య ,ఎస్సై రాములు ,సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమలత, పరిశీలించి వివరాలు సేకరించారు. పత్తి మిల్లు అగ్నిప్రమాదంపై జిల్లా కలెక్టర్ శ్రీ హర్షకు నివేదిక సమర్పించినట్లు తాసిల్దార్ విలేకరులతో తెలిపారు.

# భారీగా పెంచినా గ్యాస్ ధరలకు నిరసన కార్యక్రమాలు



మహబూబాబాద్, మార్చి 2:(నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరిచే విధంగా గ్యాస్ ధరలను భారీగా పెంచడాన్ని నిరసిస్తూ ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దవంగర చీ రోడ్డు వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈదురు ఐలయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షతన నాయకులు మరియు మహిళలతో కలిసి నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల నాయకులు సలీదండి సుధాకర్, బొమ్మెరబోయిన రాజు,దుంపల సమ్మయ్య,మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, రాజమన్సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్,రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ అనపురం రవి, పెద్దవంగర ఉపసర్పంచ్ శ్రీరాం రాము,గ్రామ పార్టీ అధ్యక్షులు కుకట్ల వీరన్న,భూక్యా దాస్రు, ధరవత్ బుజ్జమ్మ, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి, బిఆర్ఎస్ నాయకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు..

# వేసవి రాకముందే పల్లెకు దాహం

అమరావతి, మార్చి 2: వేసవి ప్రారంభం కాకముందే రాష్ట్రంలో మంచినీటి ఎద్దడి తరుముకొస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం పుష్కలంగా మంచినీరు అందుతున్న ప్పటికీ అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య మొదలైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బిందెడు నీటి కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతి ఏటా వేసవిలో తాగునీటి సమస్య తలెత్తడం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆసమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టడం తంతుగా జరుగుతోంది. అయితే, మంచినీటి సమస్యను ఎదుర్కొంటు న్న గ్రామాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు ప్రతి ఏటా విఫలం అవుతూనే ఉన్నారు. ఫలితంగా మార్చి నెల ప్రారంభమైందంటే చాలు రాష్ర వ్యాప్తంగా వందలాది గ్రామాల్లో మంచినీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్లెక్కి ఆందోళనకు దిగాల్సి వస్తోంది.

ప్రస్తుత ఏడాది కూడా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇప్పటికే మహిళలు ధర్నాలు, నిరసనలు చేపడుతుండ గా మరికొన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నీటితోనే సర్దుకుపోవాల్సి వస్తోంది. మరికొన్ని ఊర్లలో అయితే రెండు రోజులకు ఒకసారి సరఫరా అవుతోంది. పట్టణ ప్రాంతాల్లో సైతం మంచినీటి పథకాలు పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం, మరికొన్ని పథకాలు అటకెక్కినా వాటిని దీర్ఘకాలంగా మరమ్మతులు చేయించకపోవడంతో వేసవి వచ్చిందంటేనే పట్టణ ప్రజలు కూడా మంచినీటికోసం కటకటలాడాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి తాగు నీటిని పూర్తిస్థాయిలో సరఫరా చేయడంతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో సుజల స్రవంతి పథకం ద్వారా నాణ్యమైన నీటిని అందించేలా ఏర్పాట్లు చేసింది. అందుకోసం ప్రత్యేకంగా నిధులను కూడా కేటాయిస్తోంది. వేసవికి ముందే మంచినీటి సమస్య ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పదేపదే ఉన్నతాధికారులు ఆయా జిల్లాలకు చెందిన అధికారులకు సూచిస్తున్నారు. సీఎం జగన్ సైతం సమీక్షల్లో మంచినీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా కొంత మంది అధికారులు ఆదిశగా దృష్టిసారించడం లేదు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో మంచినీటి సమస్య మరింత తీవ్ర రూపం దాల్చబోతోంది.

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలో తీర ప్రాంత గ్రామాలు గొంతు ఎండుతున్నాయి. ప్రతి ఏటా తీర ప్రాంత ప్రజలు ఇదే సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నారు. బిందెడు నీళ్ల కోసం నేటికీ సముద్రం ఒడ్డున చలమల్లోని కలుషిత నీటిపై ఆధారపడుతున్నారంటే అక్కడ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గ్రామంలోని కొళాయిలు ఉన్న రెండేళ్లుగా నీరు అందించే పరిస్థితి లేదు. దీనిపై అధికారులు దృష్టి సారించిన దాఖలాలు లేవు. గ్రామానికి సరఫరా అవుతున్న సుజల స్రవంతి నీరు ఎటూ చాలకపోవడం, ఆ నీటి కోసం అందరూ ఎగబడడంతో అవస్థలు తప్పడం లేదు. ఆర్థిక స్తోమత ఉన్నవారు రూ. 20 వెచ్చించి శుద్ధ జలాలు కొనుగోలు చేస్తుంటే ఆ పరిస్థితి లేని వారు సముద్రం ఒడ్డున గల చలమల కోసం దూర ప్రాంతాలకు వెళు న్నారు. బూర్జపాడు పంచాయతీలోని డొంకూరు, చిన్న లక్ష్మీపురం, పెద్ద లక్ష్మీపురం, శివ కృష్ణాపురం గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. మరోవైపు మండపల్లి, బుడ్డెపు పేట, బాలకృష్ణాపురం, బిర్లంగి, ముచ్చింద్ర గ్రామాల్లోని దాహం కేకలు మిన్నంటు-తున్నాయి.

రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో అనంతపురం జిల్లా ఒకటి. ఈ ప్రాంతంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అయితే, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తాగు నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలోనూ వాటిని ఆచరణలో అమలు పర్చడంలోనూ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో వేసవి వచ్చిందంటే ట్యాంకర్లపైనే మంచినీటికోసం ఆధారపడాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.

ఆహ్వానం

గుంటూరు జిల్లా రచయితల సంఘం

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత

సాహితీ కళారత్న కొణతం నాగేశ్వరరావు రచించిన

గీతరచనాదీపిక

గ్రంథావిష్కరణ సభ

తేది : 12-03-2023 ఆదివారం ఉదయం 10 గం॥లకు
వేదిక : శ్రీ కొరటాల మీటింగ్ హాలు, 2/7 బ్రాడీపేట, గుంటూరు

కార్యక్రమం

సభాధ్యక్షులు : శ్రీ సోమేపల్లి వెంకట సుబ్బయ్య
అధ్యక్షులు, గుంటూరు జిల్లా రచయితల సంఘం

గ్రంథావిష్కర్త : ప్రొ॥ గుజ్జర్లమూడి కృపాచారి
విశ్రాంతాచార్యులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథులు : సరస్వతీ పుత్ర డా॥ భూసురపల్లి వెంకటేశ్వర్లు
హంస అవార్డు గ్రహీత
నటశేఖర తుర్లపాటి రాధాకృష్ణ మూర్తి
కవి, పండితులు, నాటక ప్రయోక్త

గ్రంథ స్వీకర్త : శ్రీ మేళం బాబూరావు
విశ్రాంత వైస్ ప్రిన్సిపల్, హిందూ కళాశాల, గుంటూరు

గ్రంథ సమీక్ష : శ్రీ ఎం. కృష్ణ కిశోర్ భాషాప్రవీణ
శ్రీ కె.జె. రమేష్
ఉపాధ్యక్షులు, గుంటూరు జిల్లా రచయితల సంఘం

నిర్వహణ

ఎస్.ఎం. సుభాని - నానా
ప్రధాన కార్యదర్శి కోశాధికారి

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.